తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
27 నవంబర్2024
సంపుటి : 02
సంచిక : 162
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## ఉపాధ్యాయుల గణాంకాలపై సర్కారు ఫోకస్

- సర్కారు బడుల్లో టీచర్ల లెక్కలు తీస్తున్న అధికారులు

హైదరాబాద్,
రాష్ట్రంలో పాఠశాలల్లో ఉపాధ్యాయుల గణాంకాలపై తెలంగాణ సర్కారు ఫోకస్ పెట్టింది. బడిలో పిల్లలకు ఉన్న టీచర్లకు పొంతన ఉందా లేదా అనే దానిపై విద్యాశాఖ అధికారుల ఆరా తీయగా సంచలన విషయాలు బయటపడ్డాయి. ఈ ఏడాది విద్యాసంవత్సరంలో దాదాపు 2 వేల పాఠశాలల్లో ఒక్క స్టూడెంట్ కూడా చేరలేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. విద్యాశాఖ అధికారుల లెక్కల ప్రకారం రాష్ట్రంలో2024-25 సంవత్సరానికి గాను 1899 బడుల్లో జీరో ఎన్‌రోల్‌మెంట్ -మిగతా 2 లో




## నాలుగు రాష్ట్రాల్లో త్వరలో రాజ్యసభ ఉప ఎన్నికలు

న్యూఢిల్లీ, (తరంగాలు) :
ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాల్లో త్వరలో రాజ్యసభ ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఏపీ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, హర్యాణా రాష్ట్రాల్లో ఖాళీ అయిన ఆరు స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎన్నికల సంఘం మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. ఈసీ రిలీజ్ చేసిన షెడ్యూల్ ప్రకారం.. డిసెంబర్ 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. డిసెంబర్ 10ని నామినేషన్లకు చివరి తేదీగా నిర్ణయించారు. డిసెంబర్ 11న నామినేషన్ల పరిశీలన, 13వ తేదీ నామినేషన్ల ఉపసంహరణకు చివరి గడువు. డిసెంబర్ 20వ తేదీన పోలింగ్ ఉంటుంది. అదే రోజు సాయంత్రం కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు వెల్లడిస్తారు. కాగా, ఏపీలో మోపిదేవి వెంకటరమణా రావు, బీదమస్తాన్‌రావు, -మిగతా 2 లో



## ఈవీఎంలు ప్రజాస్వామ్యానికి ముప్పు

- ఈవీఎంలకు బదులుగా పేపర్ బ్యాలెట్ తేవాలన్న పిటిషన్ కొట్టివేత
- చంద్రబాబు, జన్మోహన్ రెడ్డి ఈవీఎం ట్యాంపరింగ్‌ను ప్రశ్నించారు
-కెఎ పాల్ వాదనల

న్యూఢిల్లీ (తరంగాలు) :
దేశంలో నిర్వహించే ఎన్నికల్లో ఈవీఎంలకు బదులుగా పేపర్ బ్యాలెట్‌ను తిరిగి తీసుకురావాలని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఎ పాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసింది. ఈ పిటిషన్‌ను మంగళవారం -మిగతా 2 లో

# హస్తినలో రేవంత్ బిజీ బిజీ




- బాపూఘాట్ అభివృద్ధికి భూమి ఇవ్వండి
- మామునూరు విమానాశ్రయ పనులకు అనుమతి ఇవ్వండి
- పాల్వంచ, అంతర్గాం, ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్‌లు మంజూరు చేయండి
- కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడుకు సీఎం రేవంత్ రెడ్డి వినతి


(తరంగాలు) : న్యూఢిల్లీ
హస్తిన పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడుతో వరుస భేటీలు నిర్వహించారు. మంగళవారం సాయంత్రం రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. -మిగతా 2 లో

# కేసీఆర్‌ను తిట్టటమే రేవంత్ రెడ్డి పని



- ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ భారీ విజయం ఖాయం
- రేవంత్ రెడ్డి సీఎం పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటిదే
- ఢిల్లీవాళ్లకు కోపం వస్తే ఆయన పదవి ఊడుతది ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేం..
- దేవుళ్ల మీద ఒట్లు, హామీలకు తూట్లు..
- ప్రజల దగ్గరకు పోతే జనాలు సీఎంను ఛీ కొట్టే పరిస్థితి
- కొడంగల్‌లో రైతులకు దగ్గరకు వెళ్లలేని పరిస్థితి రేవంత్‌ది
- నేరెళ్ల బాధితులకు న్యాయం చేశాం..
- కేసీఆర్ మాత్రమే తెలంగాణ మనిషి.
- సిరిసిల్లలో దీక్షాదివస్ సన్నాహక కార్యక్రమంలో కేటీఆర్

(తరంగాలు) : సిరిసిల్ల,
ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే బీఆర్ఎస్ భారీ విజయం సాధించడం ఖాయమని కేటీఆర్ అన్నారు. సిరిసిల్లలో దీక్షాదివస్ సన్నాహక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. -మిగతా 2 లో



## తరుముకొస్తున్న పెను తుఫాను.

- ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం
- ఏపీలో 3 రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు

అమరావతి, (తరంగాలు) :
ఏపీని వానలు ఇప్పట్లో వదిలేలా లేవు. చలికాలం ప్రారంభమైనా వానల జోరు తగ్గడం లేదు. దక్షిణ అండమాన్ సముద్రంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడిన సంగతి తెలిసిందే. దీని ప్రభావంతో ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రస్తుతం స్థిరంగా కొనసాగుతోంది. ఇది ఆదివారం రాత్రికి తీవ్ర అల్పపీడనంగా మారింది. -మిగతా 2 లో



## ప్రధాని మోదీ రాజ్యాంగాని పూర్తిగా చదవలేదు

ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, (తరంగాలు) :
ప్రధాని నరేంద్ర మోదీ కచ్చితంగా రాజ్యాంగాన్ని చదవలేదని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సంవిధాన్ రక్షక్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ రాజ్యాంగాన్ని చదవలేదన్న గ్యారెంటీ ఇవ్వగలనని అన్నారు. ఒకవేళ ఆయన ఈ పుస్తకాన్ని చదివి ఉంటే, ప్రతి రోజు ఇలాంటి పనులు చేసేవాడు కాదు అని రాహుల్ -మిగతా 2 లో


## క్షీణించిన రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ ఆరోగ్యం..!!

- అపోలో ఆస్పత్రిలో చేరిన శక్తికాంతదాస్!
- అసిడిటీతో బాధపడుతున్నట్లు తెలిపిన ఆస్పత్రి వర్గాలు



న్యూఢిల్లీ, (తరంగాలు) :
భారత రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ శక్తికాంత దాస్ ఆరోగ్య సమస్యతో చెన్నైలోని ఆస్పత్రిలో చేరారు. ఆయన చిన్నపాటి సమస్యతో అపోలో ఆసుపత్రిలో చేరారు. ఈ మేరకు అపోలో ఆసుపత్రి వర్గాలు ఒక ప్రకటన విడుదల చేసింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ -మిగతా 2 లో

## ఈవీఎంలు వద్దు.. బ్యాలెట్ పేపరే కావాలి



- ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లతో ఓటింగ్‌లో అవకతవకలు
- బ్యాలెట్ పేపర్ ఓటింగ్ అవసరంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తాం
- కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

(తరంగాలు) : న్యూఢిల్లీ,
ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లతో ఓటింగ్‌లో అవకతవకలు జరుగుతున్నాయని, వాటికి బదులుగా ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్స్‌నే వినియోగించాలని కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఈవీఎంలలో ఎలాంటి లోపాలు లేవని, ఈవీఎంలకు వ్యతిరేకంగా వచ్చే ఫిర్యాదులను తాము ఎంటర్‌టైన్ చేయదల్చుకోలేదని కేఏ పాల్ పిటిషన్‌ను కొట్టివేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన రోజే ఖర్గే ఈ వ్యాఖ్యలు చేయడం -మిగతా 2 లో

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# హస్తినలో రేవంత్ బిజీ బిజీ

(మొదటి తరువాయి)

ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఈసా, మూసీ నదుల సంగమ స్థలంలోని బాపూఘాట్ అభివృద్ధికి రక్షణ శాఖ పరిధిలోని 222.27 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని కోరారు. మహాత్మా గాంధీ చితాభస్మాన్ని కలిపిన చోట ఏర్పాటు చేసిన బాపూఘాట్‌ను ప్రపంచ స్థాయిలో గాంధీ తాత్వికతను చాటే కేంద్రంగా తీర్చిదిద్దాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. బాపూఘాట్ వద్ద గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం (మెడిటేషన్ విలేజ్), చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ల్యాండ్ స్కేప్ ఘాట్లు, శాంతి విగ్రహం (స్టాచ్యూ ఆఫ్ పీస్), మ్యూజియంలతో గాంధీ సరోవర్ ప్రాజెక్టును చేపట్టనున్నామని కేంద్ర మంత్రికి వివరించారు. ఇందుకోసం రక్షణ శాఖ భూమిని బదిలీ చేయాలని విజ్ఞప్తి చేశారు. పారిశ్రామిక, రవాణాభివృద్ధికి కృషి అంతకు ముందు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, కె.రఘువీర్ రెడ్డి, ఎం.అనిల్ కుమార్ యాదవ్, ఆర్.రఘురామిరెడ్డి, కడియం కావ్యతో కలిసి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో సీఎం భేటీ అయ్యారు.

ఈ భేటీలో భాగంగా తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధి, ప్రజలకు రవాణా వసతుల మెరుగునకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. తెలంగాణలో రెండో పెద్ద నగరమైన వరంగల్‌లో ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు అవసరమైన నో అబ్జక్షన్ సర్టిఫికేట్ (ఎన్‌వోసీ)ను రాష్ట్ర ప్రభుత్వం జీఎంఆర్ నుంచి (రెండు ఎయిర్ పోర్ట్ ల మధ్య 150 కి.మీ.దూరం ఉండాలనే నిబంధన) పొందిందని సీఎం వివరించారు. దీనికోసం 253 ఎకరాల భూ సేకరణకు అవసరమైన రూ.205 కోట్లను భారత విమానయాన సంస్థ (ఏఏఐ)కి అందజేసిందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. విమానాశ్రయ పనులకు అవసరమైన అనుమతులు, అక్కడి నుంచి విమానాలు నడిపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి సీఎం రిక్వెస్ట్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు గతంలో గుర్తించిన స్థలం అనువుగా లేనందున ప్రత్యామ్నాయంగా పాల్వంచలో 950 ఎకరాలు గుర్తించామని కేంద్ర మంత్రికి తెలిపారు. ఆ భూమి వివరాల ఏఏఐని అందజేశామని, వెంటనే విమానాశ్రయ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని కోరారు. పెద్దపల్లి జిల్లాలో గతంలో గుర్తించిన భూమి ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అనువుగా లేదని ఏఏఐ ప్రీ-ఫీజుబిలిటీ సర్వేలో తేలిందన్నారు. ఇందుకు ప్రత్యామ్నాయంగా రాష్ట్ర ప్రభుత్వం అంతర్గాంలో 591.24 ఎకరాలు గుర్తించిందని%8"% అక్కడి ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆదిలాబాద్‌లో భారత వైమానిక దళం (ఐఏఎఫ్) ఆధ్వర్యంలో ఇప్పటికే 369.50 ఎకరాల భూమి ఉందని, పూర్తి స్థాయి కార్యకలాపాలకు అదనంగా 249.82 ఎకరాలు అవసరమన్నారు. అదనంగా అవసరమైన భూమి సేకరించి అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గిరిజనులు ఎక్కువగా ఉన్న ఆదిలాబాద్‌కు వెంటనే విమానాశ్రయం మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు.

వరంగల్ ఎయిర్‌పోర్ట్ వంద శాతం ఏర్పాటు చేస్తాం : కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

వరంగల్ విమానాశ్రయం విషయంలో తెలంగాణ ప్రభుత్వం ప్రో యాక్టివ్‌గా వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఈ దిశలో భూసేకరణకు సర్క్యులర్ కూడా జారీ చేసిందని చెప్పారు. ఈ నేపథ్యంలో తన హయాంలో వరంగల్ విమానాశ్రయాన్ని నూటికి నూరు శాతం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సీఎంతో భేటీ అనంతరం రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ%8"% వరంగల్‌లో పూర్తిగా ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ) ద్వారా విమానాశ్రయాన్ని నిర్మించి చూపిస్తామని చెప్పారు. వరంగల్ తోపాటు మరో మూడు (పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్) విమానాశ్రయాలను అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరినట్లు వెల్లడించారు. ఈ ఎయిర్ పోర్ట్‌ల విషయంలో ఫీజబిలిటీ స్టడీ చేయాల్సి ఉందని, వీటికి సంబంధించిన నివేదిక సానుకూలంగా వస్తే తర్వాత భూసేకరణకు వెళ్లొచ్చని చెప్పారు. ఆదిలాబాద్ విమానాశ్రయం రక్షణ శాఖ పరిధిలో ఉందన్నారు. ఆ శాఖ నుంచి అనుమతి ఉంటే అక్కడ కూడా విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తామని క్లారిటీ ఇచ్చారు. ఆదిలాబాద్‌కు ఓ వైపు ఛత్తీస్‌గఢ్, మరోవైపు మహారాష్ట్ర సరిహద్దులుగా ఉన్నాయన్నారు. ఈ జిల్లాలకు దరిదాపుల్లో విమానాశ్రయం లేదని, ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేస్తే చాలామందికి ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.

# తరుముకొస్తున్న పెను తుఫాను.

(మొదటి తరువాయి)

ఇది పశ్చిమ నుంచి వాయవ్య దిశగా కదులుతుంది. క్రమంగా బలపడుతూ దక్షిణ బంగాళాఖాతంలో సోమవారం నాటికి వాయుగుండంగా మారనున్నట్లు విశాఖ వాతావరణ కేంద్రం పేర్కొంది. దీని ప్రభావంతో తుపాను సంభవించే అవకాశం ఉన్నట్లు హెచ్చరికలు జారీ చేసింది. వాయుగుండం ప్రభావంతో బుధవారం నుంచి శనివారం వరకు కోస్తా జిల్లాల్లో ఆయా ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలుతేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని కురిసే అవకాశం ఉంది. ఈ క్రమంలో వాతావరణ కేంద్రం రైతులు, జన సామాన్యాన్ని అప్రమత్తం చేసింది. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. అనంతరం ఇది వాయవ్య దిశగా కదులుతూ బుధవారం (నవంబర్ 27) సాయంత్రానికి తమిళనాడు నుంచి శ్రీలంక తీరాలు వైపు వెళ్లనుంది. అక్కడ శ్రీలంక సమీపంలో తీరం దాటే సూచనలు ఉన్నాయని వాతావరణ కేంద్రం వెల్లడించారు. ఇక వాయుగుండం ప్రభావంతో దక్షిణ కోస్తా జిల్లాల్లో సోమవారం నుంచి వర్షాలు కురవనున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెల్పింది. వాయు గుండం ప్రభావంతో నవంబర్ 27నుంచి నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కరిసే ఛాన్స్ ఉన్నట్లు సూచించింది. అటు రాయలసీమ జిల్లాలో చెదురుమదురు వర్షాలు పడే సూచనలున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ కోస్తా తీరప్రాంతంలో బలమైన గాలులు వీస్తున్నాయని, వీటి ప్రభావంతో సముద్రం అల్లకల్లోలంగా మారినట్లు పేర్కొంది. తీరం వెంబడి గంటకు 35 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. గరిష్టంగా 65 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని స్పష్టం చేసింది. అందువల్ల మంగళవారం నుంచి సముద్రం అలజడిగా ఉంటుందని, ఈ నెల 29వ తేదీ వరకూ మత్స్యకారులు ఎవ్వరూ వేటకు వెళ్లరాదని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం అధికారులు సూచించారు. ఇదిలా ఉంటే మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా చలిగాలులు విజృభిస్తున్నాయి. ఇప్పటికే ఉదయం పూట చలి తీవ్రత అధికంగా ఉంటుంది. మునుపెన్నడూ లేనివిధంగా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రానున్న రోజుల్లో చలి మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం హెచ్చరించింది. అటు తెలంగానలోనూ చలి రోజురోజుకీ పెరిగిపోతుంది.

# కేసీఆర్‌ను తిట్టటమే రేవంత్ రెడ్డి పని

(మొదటి తరువాయి)

రేవంత్ రెడ్డి సీఎం పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటిదేనని.. ఢిల్లీవాళ్లకు కోపం వస్తే ఆయన పదవి ఊడుతదన్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేమని.. కానీ నాలుగేళ్లు వేచి చూడాల్సిందేనన్నారు. సిరిసిల్లలో ప్రజలు ఛీ కొట్టిన సరే అధికారులను అడ్డం పెట్టుకొని ఎగురుతున్న కాంగ్రెస్ సన్నాసులను గుర్తుపెట్టుకుంటామన్నారు. మొన్న సీఎం వేములవాడకు వచ్చాడని.. నాలుగు మంచి మాటలు చెబుతాడనుకున్నానన్నారు. బాలల దినోత్సవమైనా, రాజీవ్ సద్భావన యాత్ర అయినా, ఆయన పుట్టిన రోజు అయినా.. వేములవాడలో మీటింగ్ అయినా సరే కేసీఆర్‌ను తిట్టటమే పని అని.. దేవుళ్ల మీద ఒట్లు, హామీలకు తూట్లు, కేసీఆర్‌పై తిట్లు ఇవి తప్ప నువ్వేం పీకినవ్ అంటూ మండిపడ్డారు. ప్రజల దగ్గరకు పోతే జనాలను సీఎంను ఛీ కొట్టే పరిస్థితి ఉందన్నారు. కొడంగల్‌లో రైతులకు దగ్గరకు వెళ్లలేని పరిస్థితి రేవంత్‌ది అంటూ విమర్శించారు.నేరెళ్లలో ఒక సంఘటన జరిగిందని.. బాధితులకు న్యాయం చేసేందుకు తాను ప్రయత్నం చేశానన్నారు. వాళ్లను కలిశానని.. వీలైనంత వరకు సాయం చేశానన్నారు. మీరు రాజకీయం చేసే ప్రయత్నం చేశారని.. నెరేళ్ల ప్రజలంతా మొన్నటి ఎన్నికల్లో మాకే అత్యధిక ఓట్లు వేశారన్నారు. ప్రజాస్వామ్యంలో పాలకులు అంటే ప్రజలతో తిట్లు తిన్నా సరే వారి మనసు గెలుచుకునే ప్రయత్నం చేయాలంటూ చురకలంటించారు. కొడంగల్‌లో రైతులు ఏం అడిగారు.. తమ భూములకు ఎక్కువ డబ్బులు ఇవ్వాలని కోరారన్నారు. తొమ్మిది నెలలుగా నిరసన చేస్తున్నారని.. ధర్నాలు చేస్తున్నారన్నారు. అయినా వాళ్లకు సీఎం సమయం ఇవ్వలేదన్నారు. సీఎం తమ్ముడు, మంత్రులు ఎవ్వరూ వాళ్ల బతిమాలినా పట్టించుకోలేదన్నారు. ఆఖరికి కలెక్టర్ ప్రజాభిప్రాయ సేకరణకు వెళితే నిరసన తెలిపారని.. అదే రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి.. ఉరికించి కొట్టేవారన్నారు. సీఎం కేవలం అదానీ, తన అన్న, అల్లుడు, బావమరిదికి అమృతం పంచేందుకు మాత్రమే పని చేస్తున్నాడని.. ప్రజల కోసం ఏమీ చేయలేదంటూ మండిపడ్డారు. 28 సార్లు ఢిల్లీకి పోయిండని.. ఫ్లైట్ ఛార్జీలు వృథా తప్ప 28 రూపాయలు కూడా తీసుకురాలేదన్నారు. ఎనిమిది 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచారని.. వారంతా 8 రూపాయల నిధులు లేదన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్, బీజేపీ చేస్తున్న పనులను గమనిస్తున్నారన్నారు. హైదరాబాద్‌లో ఓ ఆటో డ్రైవర్‌తో మాట్లాడితే ఈ ప్రభుత్వం పోయేందుకు ఏదైనా ఉపాయం లేదా అడుగుతున్నాడన్నారు. ఒకసారి ఓటు వేస్తే ఐదేళ్లు శిక్ష పడాల్నా అంటున్నాడని.. తప్పదు మరో నాలుగేళ్లు వీళ్లు పీక్క తింటూనే ఉంటారన్నారు. ఈ ముఖ్యమంత్రికి కనీస అవగాహన, పరిజ్ఞానం కూడా లేదన్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా సిరిసిల్లలో నేతన్నలు ఉన్నారని.. మరి ఇక్కడ పెట్టాల్సిన నూలు డిపోను తీసుకొని పోయి వేములవాడలో పెట్టిండంటూ ప్రశ్నించారు. గుండుకు దెబ్బ తాకితే మోకాలి మందు పెట్టినట్లుగా ఉందన్నారు. ఇంతా తెలివైన వాళ్లు ఉండటం మన అదృష్టమన్నారు. ఏడాది పాలనలో ముఖ్యమంత్రిని ప్రజలు ఇన్ని తిట్లు తిట్టటం నేను ఎప్పుడు చూడలేదన్నారు. మీడియా, యూట్యూబ్ వాళు మైక్ పెడితే చాలు ఏమాత్రం సంకోచించకుండా రేవంత్ రెడ్డిని పొట్టు పొట్టు తిడుతున్నారన్నారు. ఆ తిట్లు విన్నాక రేషం ఉన్నోడైతే బిల్డింగ్ మీది నుంచి దూకి చస్తాడన్నారు. కానీ, రేవంత్ రెడ్డి కాబట్టి నడిచిపోతోందన్నారు. ఏడాదిలోపే ప్రభుత్వంపై ఇంత వ్యతిరేకత ఊహించలేదన్నారు. మనం పిలుపునిస్తే ఈ ప్రభుత్వానికి ప్రజలే సంవత్సరీకం పెట్టే పరిస్థితి ఉందన్నారు. అమ్మ విలువ, అన్నం విలువ లేనప్పుడే మనకు తెలుస్తుందన్నారు. అదే విధంగా ఇప్పుడు గ్రామ గ్రామాన కేసీఆర్ గురించే మాట్లాడుతున్నారు. హైదరాబాద్‌లో నాచారంలోని చెప్పుల దుకాణం, హుజుర్‌నగర్‌లో నాయీ బ్రహ్మణుడి షాప్‌ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తొలగిస్తుంటే వాళ్లు కేసీఆర్ ఎక్కడ ఉన్నావంటూ గుర్తు చేసుకుంటున్నారన్నారు. ఎప్పుడు ఎలక్షన్ వస్తుందా? కాంగ్రెస్ ను ఎప్పుడు పాతర పెడదామా? అని ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. 2001 నుంచి ఇక్కడ జిల్లా పరిషత్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండానే ఎగిరిందని.. మళ్లీ బీఆర్ఎస్ గెలుపు ఖాయమన్నారు. ప్రజల్లో కేసీఆర్ పట్ల ఎనలేని వాత్సల్యం, ప్రేమ ఉందన్నారు. దాన్ని ఎలా అనుకూలంగా మలుచుకోవాలన్నదే మనం చేయాల్సిన పనన్నారు. మనుషులుగా మనం కూడా తప్పులు, పొరపాట్లు చేసి ఉండవచ్చని.. వాటి నుంచి ఏం నేర్చుకున్నామన్నదే ముఖ్యన్నారు. ఆనాడు 'కేసీఆర్ సచ్చుడో%8"%తెలంగాణ తెచ్చుడో' అని కేసీఆర్ ఏ విధంగా తెలంగాణ తెచ్చారో గుర్తు చేసుకోవాలని సూచించారు. కేసీఆర్ స్ఫూర్తితో కాంగ్రెస్, బీజేపీకి వ్యతిరేకంగా మహా సంకల్ప దీక్ష చేయాల్సి ఉందన్నారు. తెలంగాణ తెచ్చిన దానికన్నా కేసీఆర్‌కు వచ్చే పెద్ద పేరు ఇంకేమీ లేదన్నారు. తెలంగాణ ఆడబిడ్డలు, తెలంగాణ రైతులు, నేతన్నలు, వృద్ధులు, తెలంగాణ ప్రజానీకానికి మేలు జరగాలంటే కేసీఆర్ కావాలన్నారు. విడిపోతే.. చెడిపోతాం అంటూ మొన్న మహారాష్ట్ర ఎన్నికల్లో ఒక నినాదం బాగా పాపులర్ అయ్యిందని.. మనం కూడా ఎన్నికలు వస్తే విడిపోకుండా జాగ్రత్త పడాలని.. లేకపోతే అన్యాయం జరుగుతుందన్నారు.

## ఉపాధ్యాయుల గణాంకాలపై సర్కారు ఫోకస్

(మొదటి తరువాయి)

నమోదైంది. ఈ పాఠశాలల్లో అప్పటికే 580 మంది టీచర్లు ఉన్నారు. ఎవరైనా స్టూడెంట్స్ చేరకపోతారా అని ఎదురుచూసిన విద్యాశాఖకు నిరాశ ఎదురుకాగా పిల్లలు లేని స్కూల్స్‌లో టీచర్లు ఏం చేస్తారని వారిని ఇతర స్కూల్స్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు. తెలంగాణలో మొత్తం 26,101 పాఠశాలలు ఉన్నాయి. ఈ ఏడాది విద్యార్థుల బడిబాట తర్వాత ఏ స్కూల్‌లో ఎంతమంది చేరారు. ఎంతమంది స్టూడెంట్స్ ఉన్నారు అనే లెక్కలు అధికారులు తీశారు. 1899 పాఠశాలల్లో ఒక్కరు కూడా చేరలేదు. ఇందులో 1818 ప్రాథమిక పాఠశాలలు కాగా.. 48 యూపీఎస్, 33 హైస్కూల్స్ ఉన్నాయి. పదిమందిలోపే పిల్లలున్న పాఠశాలలు 4 వేల 314 ఉన్నాయి. అందులో 3326 మంది టీచర్లు పాఠాలు చెబుతున్నారు. ఒక స్టూడెంట్ నుంచి 10 మంది వరకు ఉన్న పాఠశాలలు %-% 2415 , 2746 టీచర్లు పని చేస్తున్నారు. మారుమూల గ్రామాల్లో సైతం ప్రైవేటు పాఠశాలల వైపు పేరేంట్స్ మొగ్గ చూపుతుండటంతో ఎన్ రూల్‌మెంట్ తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. రాష్ట్రంలో హైస్కూల్స్‌లో స్టూడెంట్స్ తక్కువగా ఉన్నా విద్యాప్రమాణాలపై ఎఫెక్ట్ పడకుండా ఉండటం కోసం సబ్జెక్టులకు సరిపడా టీచర్స్‌ను కొనసాగిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 మందికి పైగా స్టూడెంట్లున్న స్కూళ్లు 9,963 ఉండగా.. వాటిలో 4313 ప్రైమరీ, 1532 యూపీఎస్, 4118 ప్రైమరీ స్కూళ్లున్నాయి. వీటిలో 75,023 మంది టీచర్లు పనిచేస్తున్నారు. ప్రతి స్కూల్?లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అధికారులు టీచర్లను అలాట్ చేస్తున్నారు. అయితే ప్రైమరీ స్కూళ్లే కాదు.. హైస్కూళ్లు కూడా జీరో ఎన్?రోల్?మెంట్ ఉండగా, సింగిల్ డిజిట్ స్కూల్‌లు కూడా ఉండటం కొంత ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.

## నాలుగు రాష్ట్రాల్లో త్వరలో రాజ్యసభ ఉప ఎన్నికలు

(మొదటి తరువాయి)

ఆర్.కృష్ణయ్య రాజీనామాలతో మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీ అయిన విషయం తెలిసిందే.

## ఈవీఎంలు ప్రజాస్వామ్యానికి ముప్పు

(మొదటి తరువాయి)

సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పీబీ వరాలేలతో కూడిన ధర్మాసనం విచారించింది. చంద్రబాబు నాయుడు, వైఎస్ జగన్మోహన్ రెడ్డి వంటి నేతలు కూడా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఈవీఎం) ట్యాంపరింగ్‌ను ప్రశ్నించారని, ఈవీఎంలను ట్యాంపర్ చేయొచ్చని కెఎ పాల్ వాదించారు. బ్యాలెట్లను ఉపయోగించే అమెరికా వంటి దేశాల పద్ధతులను ఇండియాలోనూ అనుసరించాలని సూచించారు. ఈవీఎంలు ప్రజాస్వామ్యానికి ముప్పు కలిగిస్తాయని, ఎలన్ మస్క్ వంటి ప్రముఖులు కూడా ఈవీఎం ట్యాంపరింగ్‌పై ఆందోళన వ్యక్తం చేశారని తెలిపారు. చంద్రబాబు నాయుడు, జగన్మోహన్ రెడ్డి సహా పలు రాజకీయ పార్టీలు, నేతలు కూడా తన వైఖరికి మద్దతు ఇస్తున్నారని పేర్కొన్నారు. దీనికి స్పందించిన ధర్మాసనం ''చంద్రబాబు నాయుడు, జగన్మోహన్ రెడ్డి ఓడిపోయినప్పుడు ఈవీఎంలు ట్యాంపర్ అయ్యాయని అంటారు. గెలిచినప్పుడు ఈవీఎంలు గురించి ఏమీ అనరు. దీన్ని మేము ఎలా చూస్తాము? ఈ పిటిషన్ కొట్టివేస్తున్నాం. ఇవన్నీ వాదించే ప్రదేశం ఇది కాదు'' అని పేర్కొంది.

## ప్రధాని మోదీ రాజ్యాంగాని పూర్తిగా చదవలేదు

(మొదటి తరువాయి)

అభియాన్‌లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసిందని, కులగణన అనేది సమాజానికి మెగా హెల్త్ చెకప్ లాంటిందని ఆయన అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించేది గాంధీ కుటుంబం మాత్రమే అని ఆయన పేర్కొన్నారు. మేం అంతా ఆ కుటుంబం వైపు మద్దతుగా ఉన్నామన్నారు.

## ఈవీఎంలు వద్దు.. బ్యాలెట్ పేపరే కావాలి

(మొదటి తరువాయి)

గమనార్హం.'ఈవీఎంలను పక్కన పెట్టాలంటే మనం అందరం ఒక్కతాటిపైకి రావాల్సిన అవసరం ఉంది. నేను ఎన్నికల గురించి మాట్లాడాలనుకోవడం లేదు. అయితే ఈవీఎంల కారణంగా పేద, బడుగు బలహీన వర్గాల ఓట్లు వృథా అవుతున్నాయి. వాళ్లంతా బ్యాలెట్ పేపర్ ఓటింగ్‌నే కోరుకుంటున్నారు' అని ఖర్గే చెప్పారు. ఢిల్లీలోని తల్కతోరా స్టేడియంలో జరిగిన సంవిధాన్ రక్షక్ అభియాన్ కార్యక్రమంలో ఖర్గే మాట్లాడారు. 'ఈవీఎంలు వాళ్ల దగ్గరే పెట్టుకోనివ్వండి. మాకు ఈవీఎంలు వద్దు. మేం బ్యాలెట్ పేపర్‌తో జరిగే ఓటింగ్‌ను కోరుకుంటున్నాం.' అని ఖర్గే అన్నారు. బ్యాలెట్ పద్ధతిలో ఓటింగ్ కోసం రాహుల్‌గాంధీ మరోసారి భారత్ జోడో యాత్ర చేయాలని ఖర్గే కోరారు. బ్యాలెట్ పేపర్ ఓటింగ్ అవసరంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తామని అన్నారు. అందుకోసం ఇతర రాజకీయ పార్టీలతో కూడా మాట్లాడుతామని చెప్పారు.

## క్షీణించిన రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ ఆరోగ్యం..!!

(మొదటి తరువాయి)

శక్తికాంత దాస్ అసిడిటీతో బాధపడుతున్నారని, చికిత్స కోసం చెన్నైలోని అపోలో ఆసుపత్రిలో చేరినట్లు పేర్కొంది. ప్రస్తుతం అతను బాగానే ఉన్నారని, మరో 2-3 గంటల్లో డిశ్చార్జ్ అవుతారని వెల్లడించింది. అతని ఆరోగ్యానికి సంబంధించిన ప్రకటన కూడా %=దీ×% ప్రతినిధి విడుదల చేశారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ అసిడిటీతో బాధపడుతున్నట్లు తెలిపింది. వైద్య పరీక్షల కోసం చెన్నైలోని అపోలో ఆసుపత్రిలో చేరారని చెప్పారు.ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని ఆర్బీఐ అధికార ప్రతినిధి తెలిపారు. మరో 2-3 గంటల్లో డిశ్చార్జి కానున్నారు. చింతించాల్సిన పనిలేదు. ప్రస్తుత ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ పదవీ కాలం కూడా డిసెంబర్ 10తో ముగియనుంది.ఉర్జిత్ పటేల్ హఠాత్తుగా రాజీనామా చేయడంతో ఆరేళ్ల క్రితం ఆర్‌బీఐ గవర్నర్‌గా శక్తికాంత దాస్ బాధ్యతలు చేపట్టారు. తన పదవీ కాలంలో, కోవిడ్ కారణంగా దేశంలో తలెత్తిన ద్రవ్యోల్బణం సమస్యను నియంత్రించడంలో ఆయన విశేషమైన కృషి చేశారు.

# రాజ్యాంగం ప్రశ్నించే హక్కును ఇచ్చింది





**-భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి**
**-రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్**
**-రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క**

**ములుగు ప్రతినిధి ,26నవంబర్,(తరంగాలు):** భారత రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని,రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు చొరవ చూపాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.మంగళవారం 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ తో కలిసి రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రశ్నించే హక్కును రాజ్యాంగం రూపొందించిందని, రాజ్యాంగంలోని ప్రతి విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప మేధస్సు గల వ్యక్తి అని, అనేక కష్ట నష్టాలు పడి భవిష్యత్తు తరాల వారికి ఇబ్బందులు కలగకుండా పలు చట్టాలను రూపొందించిన మహనీయుడని కొనియాడారు. రాజ్యాంగాన్ని రూపొందించిన ఆ మహనీయుడు పండిత్ జవహర్లాల్, సర్దార్ వల్లభాయ్ పటేల్ తో కలిసి పార్లమెంట్లో ఆమోదింప చేశారని,కొంతమంది వ్యక్తులు రాజ్యాంగ చట్టాలను తుంగలో తొక్కినందుకు ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంటరానితనం నిర్మూలన,ప్రతి ఒక్కరు విద్య నేర్చుకోవాలనే తపనతో ముందు సాగారని, మహనీయులు రూపొందించిన రాజ్యాంగ చట్టాలు అమలు కాని పక్షంలో ఎస్సీ,ఎస్టీ,బీసీలకే కాకుండా మానవులందరికీ నష్టం జరుగుతుందని అన్నారు. ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని రూపొందించిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ సభ్యులు జన్ను రవి,ఎమ్మార్పీఎస్ నాయకులు,ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలకే దిక్సూచి మన రాజ్యాంగం






**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**వరంగల్ ప్రతినిధి ,26నవంబర్,(తరంగాలు ):** డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో మనం రూపొందించుకున్న భారత రాజ్యాంగం,ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలకే దిక్సూచి అనడంలో సందేహం లేదని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా హనుమకొండ అంబేద్కర్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే నాగరాజు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకున్న రోజును గుర్తు చేసుకుంటూ నిర్వహించుకునే రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రజలకు నా శుభాకాంక్షలు అన్నారు.భారతదేశంలో ఎన్నో మతాలు,కులాలు,జాతులు కలిసి మనుగడ సాగిస్తున్నాయంటే అది మన రాజ్యాంగం గొప్పతనమేనని అన్నారు.అంతటి మహత్తరమైన రాజ్యాంగాన్ని మనకు అందించిన డాక్టర్ అంబేద్కర్ మనకు ప్రాత:స్మరణీయుడని కొనియాడారు.రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆ మహనీయుడికి నా ఘన నివాళి అర్పిస్తున్నానని తెలిపారు.రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటూ సమానత్వంతో కూడిన అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా పురోగమిస్తామని నియోజకవర్గ ప్రజలకు హామీ ఇస్తున్నానని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎండీ చోటే, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మన్నె బాబు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 21,22తేదీలలో గోల్డెన్ జూబ్లీ వేడుకలు



**జఫర్గడ్ 26నవంబర్,(తరంగాలు ):** మండలంలోని కూనూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో డిసెంబర్ 21,22 తేదీలలో జరిగే గోల్డెన్ జూబ్లీ వేడుకల సందర్భంగా ఆదివారం కోర్ కమిటీ ఆద్వర్యం లో సన్నాహక సమావేశం జరిగింది.వేడుకలను అత్యంత అట్టహాసంగా వైభవంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్ల గురించి రెండు రోజుల పాటు జరిగే కార్యక్రమాల ఎజెండాను రూపొందిచినట్లు తెలిపారు. గోల్డెన్ జూబ్లీ వేడుకల నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అనేక కమిటీలు వేయాలని సమావేశం లో తీర్మానిచ్చినట్లు కోర్ కమిటీ బాధ్యులు వివరించారు. ఫుడ్ కమిటీ, ఆహ్వాన కమిటీ , స్టేజి అలంకరణ , సౌండ్ సిస్టం లైటింగ్ , కల్చరల్ కమిటీ ల తో పాటు మహిళా విద్యార్థినిల కోసం ప్రత్యేకంగా మహిల కమిటీ ఏర్పాటు చేస్తునట్లు కమిటీ పేర్కొంది. పూర్వ విద్యార్థినీలకు ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా అన్ని సౌకర్యంలు కల్పిస్తున్నట్లు తెలిపారు. సుమారుగా 3000 మంది పూర్వ విద్యార్థిని విద్యార్థులు తమ జీవిత భాగస్వామితో ప్రతి ఒక్కరూ విచ్చేసి గోల్డెన్ జూబ్లీ వేడుకలను విజయవంతం చేయడం లో కీలక భూమిక పోషించాలని కమిటీ సభ్యులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.గోల్డెన్ జూబ్లీ వేడుకల మొదటి రోజు స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి హన్మకొండ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య ,జనగాం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా , వర్ధన్నపేట అసిస్టెంట్ కమీషనర్ అప్ పోలీస్. జిల్లా విద్యాధికారి ఇతర సంబధిత అధికారులను ఆహ్వానించనున్నట్లు కమిటీ పేర్కొంది. 1950 దశకం లో ప్రాథమిక పాఠశాలగా ప్రారంభమై 1973 దశకంలో పదవ తరగతి గా అప్ గ్రేడ్ అయ్యి 2024 కు 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న వేడుకలలో అందరు పాల్గొని అట్టహాసంగా అత్యంత వైభవంగా అందరి హృదయాలలో నిలిచిపోయే లాగా నిర్వహించాలని కమిటీ విజ్ఞప్తి చేసింది .ఈ పాఠశాలలో అక్షర పునాదులు వేసుకొని జీవితం లో స్థిరపడిన 11 గ్రామాల పూర్వ విద్యార్థిని విద్యార్థులు విధిగా హాజరై విజయవంతం చేయాలని కమిటీ విజ్ఞప్తి చేసింది.

# సీఎం రేవంత్ రెడ్డి పాలనలో అభివృద్ధి పథంలో తెలంగాణ

**-నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ**
**-పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి**






**దేవురుప్పుల,26నవంబర్,(తరంగాలు):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో రాష్ట్రం అభివృద్ధిలో పయనిస్తుందని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి తెలిపారు. సోమవారం ప్రజాపాలన ఉపాధి దినోత్సవం సందర్భంగా దేవరుప్పుల మండలంలోని లక్ష్మణ్ తండాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో మంజూరైన సుమారు 20 లక్షల రూపాయల వ్యయంతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లోని సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అందుకు ప్రజలు సహకరించాలని తెలిపారు.త్వరలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు,మూడో విడత రైతు రుణమాఫీ జరుగుతుందని అన్నారు.ఎమ్మెల్యే వెంట మాజీ ప్రజా ప్రతినిధులు,అధికారులు,పార్టీ కార్యకర్తలు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీఐ చట్టాన్ని సద్వినియోగించు కోవాలి

**వంటేపాక శ్రవణ్ కుమార్**



**హైదరాబాద్, నవంబర్ 26(తరంగాలు ):** సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వంటేపాక శ్రవణ్ కుమార్ అన్నారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు మంగళవారం సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ అధ్యక్షుడు చంటి ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి,వంటేపాక శ్రవణ్ కుమార్ కు నియామకపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని,అధికారుల్లో జవాబుదారీతనం కొరవడిందని ఆందోళన వ్యక్తంచేశారు. నిర్ణీత సమయం లోపు సమాచారం అందించకపోతే అప్పిలేట్ అధికారికి అప్పీల్ చేసుకోవచ్చని, ఇక్కడా స్పం దన రాకపోతే రాష్ట్ర సమాచార చట్టం చీఫ్ కమిషనర్ కు అప్పీల్ చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం,తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు గంగా రజినీ ప్రియ రెడ్డి,శివ,బత్తుల మహేష్ గౌడ్,నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ మండలం అధ్యక్షులు గా జంగిలి రాజు



**తరంగాలు/సంగెం** ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దళిత రత్న కేదాశి మోహన్ ఆదేశాల మేరకు పరకాల నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్ముల బిక్షపతి ఆధ్వర్యంలో సంగెం మండలా ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుని ఎన్నిక సమావేశం జరిగింది. ఈ కమిటీ నియమాకనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు నమిండ్ల క్లైమేంట్ మండల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా జంగిలి రాజు ను నియమిస్తూ నియమక పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు నమిండ్ల క్లైమేంట్ మాట్లాడుతూ జిల్లా కమిటీలు నియోజకవర్గ కమిటీలు మండల కమిటీలు డివిజన్ కమిటీలు గ్రామ కమిటీలు. పూర్తిస్థాయిలో వేసి ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గీసుకొండ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బరిగెల యాకూబ్ కోట రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడడంలో భారత రాజ్యాంగందే కీలక పాత్ర

**-భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**



**సంగెం,26నవంబర్,(తరంగాలు) :** ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం ఉన్న మనదేశంలో భిన్నత్వంలో ఏకత్వమని,ప్రజల హక్కుల పరిరక్షణ,ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడడంలో భారత రాజ్యాంగందే కీలక పాత్ర అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి వ్యాఖ్యానించారు.భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా ప్రజలందరికీ పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మంగళ వారం సంగెం మండల కేంద్రంలోని కుంటపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో కలిసి భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం భారత రాజ్యాంగ పీఠికను చదివి,ప్రతిజ్ఞ చేపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతలైన డాక్టర్ బీఆర్ అంబేద్కర్,న్యాయ కోవిదులు,రాజ్యాంగ నిపుణులు,స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్మరించుకోవడం మన కర్తవ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల మహాసభ కరపత్రాలను విడుదల చేసిన అదనపు కలెక్టర్ మోతిలాల్



**చెన్నూర్, నవంబర్26. (తరంగాలు):** ఎస్సీ ఎస్టీ జర్నలిస్టుల ప్రథమ మహాసభల కరపత్రాలను మంగళవారం అదనపు కలెక్టర్ సభావత్ మోతిలాల్ విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల శ్రీధర్ మాట్లాడుతూ.. నవంబర్ 29న హైదరాబాదులోని భాస్కర ఆడిటోయం, బిర్లా సైన్స్ సెంటర్ బిర్లా మందిర్ రవీంద్ర భారతి ఎదురుగా హైదరాబాదులో జరగనున్న దళిత, గిరిజన జర్నలిస్టుల రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. సమాజంలో ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేసే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మహాసభలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జర్నలిస్టులకు ఇచ్చే ఇండ్ల స్థలాల విషయంలో, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో దళిత, గిరిజన జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అలాగే జర్నలిస్టుల పిల్లలకు కార్పొరేట్ విద్యాసంస్థల్లో 100శాతం రాయితీ కల్పించాలన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులలో 70శాతం గాయత్రి కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకంలో దళిత, గిరిజన జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. జిల్లాలలో ఉన్న ఎస్సీ ఎస్టీ జర్నలిస్టులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కొండ శ్రీనివాస్, తలారి సమ్మయ్య, ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకున్న కరీమాబాద్ అంబేద్కర్ యువజన సంఘం.....





**వరంగల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 26(తరంగాలు)** భారత రాజ్యాంగ దినోత్సవం 75.భారత రాజ్యాంగ దినోత్సవం. కరీమాబాద్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జక్కుల రాజు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.ఇట్టి కార్యక్రమంలో బాన కమిటీ అధ్యక్షులు నీల మల్లేశం బిఎస్పి రాష్ట్ర నాయకులు బొమ్మల అంబేద్కర్ వార్డ్ పెద్దలు కడారి కుమార్ పాల్గొని ప్రసంగించారు భారత రాజ్యాంగం మన దేశానికి ఆత్మ రాజ్యాంగ సభ 1949 నవంబర్ 26న భారత జంగానికి తుది ఆమోదం తెలిపింది ఈరోజున రాజ్యాంగ దినోత్సవం గా పిలుస్తారు. భారత రాజ్యాంగం కేవలం చట్టాల సముదాయం కాదు న్యాయం స్వేచ్ఛ సమానత్వం మరియు సూత్రాలను పొందు పరిచే పత్రం అయితే మన సమాజంలోని కొన్ని ప్రతిక్కుల విషయాలను చరిత్రను చూసిన తర్వాత ఈ రాజ్యాంగం ఇచ్చిన హక్కుల యొక్క ప్రాముఖ్యతను హైలెట్ చేస్తుంది స్వాతంత్రానికి పూర్వం భారత దేశంలో కుల వివక్షత లింగ వివక్షత సమానత ఆర్థిక అసమానత మరియు అంటరానితనం యొక్క చీకటి కాలం ఉంది.ఈ ఇబ్బందులపై రాజ్యాంగం బలమైన వెలుగునిచ్చింది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం భారత సమాజానికి సమానమైన జీవన విధానాన్ని అందించింది కుల అసమానత మరియు అంటరానితనాన్ని తొలగించడానికి రాజ్యాంగం 14 15 మరియు 17 ఆధునికరంలో ప్రతి ఒక్కరికి సమానత్వం అంటరానితనాన్ని పరిచరించే హక్కును ఇచ్చింది ఆర్థిక సమాన తను ఆ తగ్గించడానికి ఇదే దేశానికి విధానా మార్గదర్శలను ఇచ్చింది ఇది వెనుకబడిన ప్రజలకు రిజర్వేషన్లు విద్యా మరియు ఉపాధి అవకాశాలు లభించింది మరియు వారు తమకు తాము అభివృద్ధి చేసుకునేందుకు వీలు కల్పించింది రాజ్యాంగం స్త్రీలకు సమానత్వ హక్కులను కల్పించింది ఆర్టికల్ 15 3 మహిళల కోసం ప్రత్యేక కేటాయింపులు చేయడానికి రాష్ట్రానికి అధికారం ఇస్తుంది బాలికల విద్యావికాసం కోసం అనేక పథకాలు అమలు చేశారు. మహిళలు ఉపాధి సామాజిక భద్రత కోసం ప్రత్యేక చట్టాలు చేశారు ఇంతకుముందు మహిళలు కేవలం ఇంటి నాలుగు గోడల మధ్య ఉండేవారు కానీ రాజ్యాంగం కల్పించిన హక్కుల వల్ల నేడు మహిళలు సమాజంలో అన్ని రంగాల్లో తమ వంతు కృషి చేస్తున్నారు.ఇది రాజకీయాలు న్యాయవ్యవస్థ లేదా పారిశ్రామిక రంగం మహిళల భాగస్వామ్యం గా పెరిగింది.భారత రాజ్యాంగంలో దేశంలోని ప్రతి వ్యక్తి ప్రతి పౌరుడి కర్తవ్యం భారత రాజ్యాంగంలోని బలం వల్లే నేడు మన ఆచరణీయ ప్రజాస్వామ్యంగా దేశంగా నిలుస్తున్నాం కాబట్టి మనమందరం రాజ్యాంగాన్ని గౌరవించాలి దాన్ని ప్రాథమిక సూత్రాలను గౌరవించాలి మన భారత ఉత్సవాల భవిష్యత్తు ఈ సూత్రాలపై ఆధారపడి ఉంది భారత రాజ్యాంగం అందరికీ న్యాయం అందరికీ సమానత్వం మరియు అందరికీ గౌరవం,ఇట్టి కార్యక్రమంలో యువజన సంఘం ప్రధాన కార్యదర్శి తరాల రవితేజ,కోశాధికారి రాంప్రసాద్,ఉపాధ్యక్షులు మగిడి సుధాకర్,ఒగ్గుల నరేందర్,ఒంటరి సురేష్ జక్కుల నరేష్,పంటల కిరణ్, బత్తుల రాజేందర్,యువజన సంఘ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశ రాజ్యాంగం ఒక పవిత్ర గ్రంథం

**-నెహ్రూ యువ కేంద్రం వారి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు**



**పాలకుర్తి,నవంబర్ 26, (తరంగాలు):** జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్, సూపరిండెంట్ బానోతు దేవిలాల్ ఆదేశాల మేరకు జనగామ జిల్లా పాలకుర్తి మండలం కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల నందు రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వ్యాసరచన పోటీలు,ర్యాలీ నిర్వహించి ప్రియాంబుల్,చదివించడం జరిగింది. వ్యాసరచన పోటీలో విజేతలైన వారికి ముఖ్య అతిథిగా మండల ఎంపీడీవో, ఎంఈఓ నరసయ్య ,పాల్గొని మొదటి బహుమతి బి వైష్ణవి, ద్వితీయ బహుమతి జే లేఖన,తృతీయ బహుమతి ఏ తేజశ్రీ లకు బహుమతులను అందజేయడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ దేశ రాజ్యాంగం ఒక పవిత్ర గ్రంథంఅని అన్నారు.రాజ్యాంగం అన్ని రకాల కులమత వ్యవస్థను సమానత్వంగా చూడడంలో తోడ్పడుతుందని అన్నారు. అదేవిధంగా కళాశాల ప్రిన్సిపాల్ రేణుక రాథోడ్ మాట్లాడుతూ రాజ్యాంగం రాయడానికి అంబేద్కర్ చాలా శ్రమించారని అంబేద్కర్ ఆశయాలను ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయురాలు లు , నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోతు వీరన్న నాయక్ మాట్లాడుతూ రాజ్యాంగంలో



ప్రతి మనిషికి సమాన హక్కులు స్వేచ్ఛ సమానత్వం కల్పించాలని వారు అంబేద్కర్ ని కొనియాడారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలపై హింసలను అరికట్టాలి

**-ఐద్వా, ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కమిటీలు**

**వరంగల్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 26,(తరంగాలు)** దేశంలో మతోన్మాద శక్తులు స్త్రీల జీవితాలను అల్లకల్లోలాలు చేస్తూ మహిళల పైన లైంగిక వేధింపులు చేస్తూ హింసలకు పాల్పడుతున్నటువంటి ఉన్మాదులను శిక్షించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి నలగంటి రత్నమాల అన్నారు ఈరోజు మహిళ హింస వ్యతిరేక దినం సదస్సును కృష్ణ కళాశాలలో ఐద్వా, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల మాట్లాడుతూ ఆసియా దేశాల్లో హింస చాలా ఎక్కువగా ఉంటుంది పారిశ్రామిక విప్లవాలు వచ్చిన యూరప్, అమెరికాలో కూడా హింస ఉండేది దేశంలో మహిళల పైన విద్యార్థుల పైన పసిపిల్లల నుండి ముసలి వాళ్ళ దాకా వయస్సుతో తేడా లేకుండా స్త్రీల పైన హింసలకు పాల్పడుతున్నటువంటి వారందరినీ శిక్షించాలని ఐక్యరాజ్యసమితి 1999లో ప్రకటించడం జరిగింది కొన్ని మహిళా ఉద్యమాల వల్ల కొన్ని చట్టాలు వచ్చినప్పటికీ చట్టాల దారి చట్టాలదే అన్న విధంగా ఈ ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి స్త్రీలకు సమాన అవకాశాలు కల్పించాలని సమాన ఉపాధి కల్పించాలని




సమాన పనిగంటలు కల్పించాలని అన్నారు గ్రామస్థాయి నుంచి గ్లోబల్ స్థాయి వరకు, కుటుంబం నుంచి పబ్లిక్ స్థలాల్లో పని చేసే మహిళల వరకు లైంగిక వేధింపులు లైంగిక దాడులు ఆగడం లేదు కనీసం స్త్రీలకు పిల్లలకు రక్షణ లేని పరిస్థితులు ఉన్నాయి. భారత ప్రభుత్వం ఎన్నో రక్షణ చట్టాలను తీసుకొచ్చినప్పటికీ ఇష్టానుసారంగా మహిళలను వేధిస్తున్న వారి పైన చర్యలు తీసుకోకపోగా వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతుగా నిలుస్తున్నాయి అని అన్నారు. కాబట్టి ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మహిళల పైన జరుగుతున్నటువంటి దాడులను హింసలను అరికట్టాలని అన్నారు.అదేవిధంగా కళాశాల ప్రిన్సిపాల్ శరద్భుతి మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటినుంచే సమాజం పైన సమాజంలో స్త్రీల పైన జరుగుతున్నటువంటి దాడుల పైన అవగాహన తెలుసుకోవాలని అన్నారు. ఎటువంటి సమస్యలు వచ్చిన పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని అన్నారు స్త్రీలు అన్ని పనులలో నేర్పరితనం కలిగి ఉంటూ తమనితాము రక్షించుకునే విధంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు విజయ జిల్లా సహాయ కార్యదర్శి అనిత ఎస్ఎఫ్ఐ నాయకులు అరుణ్ ఈశ్వర్ ఎన్ఎస్ఎస్ అధికార ప్రతినిధి వనమాల ప్రవళిక మరియు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన విజయోస్తవాలు, రాజ్యాంగ దినోత్సవం



**ఆలేరు ఆర్సీ,నవంబరు 26(తరంగాలు)** యాదాద్రి భువనగిరి జిల్లా మండలంలో ప్రజా పాలన విజయోస్తవాలు మరియు రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆత్మకూరు, కూరెళ్ల, తుక్కాపురం గ్రామంలో ఉపాధి హామీ పనుల జాతర నిర్వహించడం జరిగింది. ఈ



కార్యక్రమంలో ఉపాధి హామీలో ఎక్కువ పనిదినాలు చేసిన కూలిని, మొక్కల సంరక్షణ చేసిన కూలిని, పారిశుధ్య కార్మికుని పని ప్రదేశంలో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జె రాములునాయక్, ఇంచార్జి ఎంపీఓ, సూపరింటెండెంట్ ఏ లోకేశ్వర్ రెడ్డి,ఏపీఓ రమేష్, ఈసీ శ్రీనివాస్, టీఏలు మల్లేష్ యాదవ్, శ్రీశైలం గౌడ్,నిర్మల, ఆయాగ్రామాల పంచాయతీ కార్యదర్శులు,క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు

RNI. TELTEL/2022/83463
తరంగాలు
జాతీయ దిన పత్రిక
Tharangalu Daily News Paper

# ప్రజాస్వామ్య దేశాలకు రాజ్యాంగమే బలం

**-కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు అనిల్**




**వర్ధన్నపేట ప్రతినిధి, .26నవంబర్ (తరంగాలు):** డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో మనం రూపొందించుకున్న భారత రాజ్యాంగం,ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలకే దిక్సూచి అనడంలో సందేహం లేదు అని వర్ధన్నపేట కాంప్లెక్స్,ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగా అనిల్ అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంతో మంగళవారం వర్ధన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేసుకుంటూ 200 మంది విద్యార్థులు గ్రామంలో ఫిరంగిగడ్డ నుండి అంబేద్కర్ జంక్షన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకున్న రోజును గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులు విద్యార్థులకు,ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ1949 నవంబరు 26వ తేదీన కానిస్టిట్యుయెంట్ అసెంబ్లీ ఆఫ్ ఇండియా కానిస్టిట్యూషన్ ఆఫ్ ఇండియాను అడాప్ట్ చేసుకుందన్నారు.1950 నవంబరు 26 నుండి భారత రాజ్యాంగం అమలులోకి వచ్చింది. అమలులోకి వచ్చి నవంబర్ 26వ తేదికి 75 వసంతాలు పూర్తి అవుతున్న సందర్భంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.భారతదేశంలో ఎన్నో మతాలు,కులాలు, జాతులు కలిసి మనుగడ సాగిస్తున్నాయంటే అది మన రాజ్యాంగం గొప్పతనమే.అంతటి మహత్తరమైన రాజ్యాంగాన్ని మనకు అందించిన డాక్టర్ అంబేద్కర్ మనకు ప్రాత: స్మరణీయుడు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆ మహనీయుడికి నా ఘన నివాళి అర్పిస్తున్నాము. రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటూ సమానత్వంతో కూడిన అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా మనందరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులు సాధు రమేష్, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బరిగెల దేవయ్య,కుమారస్వామి,అశోక్



కుమార్, మదన్మోహన్,లలిత్ కుమార్,సునీత,కళ్యాణి, సుధారాణి,ప్రియదర్శిని, మంజు సుప్రియ,ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులు భ్యాల బెట్రిస్, రాజకుమారి, రహీం,సురేష్,జూనియర్ అసిస్టెంట్ అంజలి, గాయాల సుమన్,తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల నివాళులు అర్పించిన తాటికాయల రాజేందర్



**జఫర్గడ్ నవంబర్ 26(తరంగాలు):** భారత రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు చొరవ చూపాలని అన్నారు. 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసినా అన్నంతరం పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తాటికాయల రాజేందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రశ్నించే హక్కును రాజ్యాంగం రూపొందించిందని, రాజ్యాంగం లోని ప్రతి విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప మేధస్సు గల వ్యక్తి అని, అనేక కష్ట నష్టాలు పడి భవిష్యత్తు తరాల వారికి ఇబ్బందులు కలగకుండా పలు చట్టాలను రూపొందించిన మహనీయుడని కొనియాడారు. రాజ్యాంగాన్ని రూపొందించిన ఆ మహనీయుడు పండిత్ జవహర్లాల్, సర్దార్ వల్లభాయ్ పటేల్ తో కలిసి పార్లమెంట్లో ఆమోదింప చేశారని, కొంతమంది వ్యక్తులు రాజ్యాంగ చట్టాలను తుంగలో తొక్కినందుకు ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంటరానితనం నిర్మూలన, ప్రతి ఒక్కరు విద్య నేర్చుకోవాలనే తపనతో ముందు సాగారని, మహనీయులు రూపొందించిన రాజ్యాంగ చట్టాలు అమలు కాని పక్షంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకే కాకుండా మానవులందరికీ నష్టం జరుగుతుందని అన్నారు. ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని రూపొందించిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు.

## భారత దేశానికి రాజ్యాంగమే దిక్సూచి



**రాయపర్తి,నవంబర్ 26(తరంగాలు):** భారత దేశానికి రాజ్యాంగం దిక్సూచి వంటిదని తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. భారత రాజ్యాంగం 75వ వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఐత జంపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహశీల్దార్ శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల కమిటీ చైర్మన్ ఐత రాజు మాదిగ విచ్చేసి మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాజ్యాంగ పటిష్టతతో దేశ అభివృద్ధి ప్రయాణం సాగుతుందన్నారు. భారతదేశం ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా ఉండాలని రాజ్యాంగం ఆశిస్తోందని, ఆ ఆశయాలను సజీవంగా ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు. విభిన్నమైన మన దేశాన్ని.. రాజ్యాంగం ఏకీకృతం చేస్తోంది అన్నారు. రాజ్యాంగ నిర్మాణంపై ప్రజలు చైతన్యవంతులు కావాలన్నారు. ప్రజాస్వామ్యానికి హక్కులే పునాదులు అని వ్యాఖ్యానించారు. ప్రపంచంలోనే సుదీర్ఘమైన రాజ్యాంగాన్ని రూపొందించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ఉపోద్ఘటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మాచర్ల పరమేశ్వర్, గారె సందీప్, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి గారె నరేష్, పిరని ప్రవీణ్,రాము,ప్రశాంత్, మధు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన పిఏసిఎస్ భవనాన్ని,వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్





**నర్సింహులపేట నవంబర్ 26, తరంగాలు** నూతన పి ఎసిఎస్ భవనాన్ని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ మంగళవారం మండల కేంద్రంలోని పిఎసిఎస్ భవనాన్ని ప్రారంభించిన అనంతరం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో ఏ రాష్ట్రంలో ఏ విధంగా సన్న రకం ఒక కింటా కి బోనస్ తో కలిపి 2820 రూపాయలు మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించిందని అలాగే దొడ్డు రకం ఒక కింటా కి 2300 రూపాయల మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. ప్రజల పట్ల, రైతుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తినలేని ప్రేమ ఉందని మాయమాటలు చెప్పే ప్రతిపక్ష పార్టీ నాయకులను నమ్మవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలోతాసిల్దార్ నాగరాజు, డిసిసిబి చైర్మన్ వరంగల్ మారెన్ని రవీందర్ రావు , డీసీబీ నెంబర్ చాపల యాదగిరి రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్, పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము, పిఎసిఎస్ డైరెక్టర్ రజనీకాంత్ ,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు దస్రు నాయక్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండీ. మహబూబ్ ఖాన్, బీసీ సెల్ అధ్యక్షులు గుండ గాని వెంకన్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కదుదుల రామకృష్ణ, యూత్ అధ్యక్షులు చిర్ర సతీష్, బొబ్బ సోమిరెడ్డి, పిఎసిఎస్ కార్యవర్గ సభ్యులు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు,మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచులు,ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**ఆలేరు ఆర్సీ,నవంబరు 26(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో మంగళవారం రిజు " భారత రాజ్యాంగ దినోత్సవం" వేడుకలు ఘనంగా నిర్వహించినారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జె . రాములు నాయక్ఎంపీడీఓ, ఏ. లోకేశ్వర్ రెడ్డి పర్యవేక్షకులు, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇన్నర్ రింగ్ రోడ్డులో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం

**-కుడా చైర్మన్ ఇనగాలకు కృతజ్ఞతలు తెలిపిన రైతులు**



**వరంగల్,26నవంబర్, (తరంగాలు):** ఇన్నర్ రింగ్ రోడ్డులో భూములు కోల్పోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందినట్లు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి తెలిపారు.వరంగల్ అభివృద్ధిలో బాగంగా ఇన్నర్ రింగ్ రోడ్డు కోసం భూ సేకరణలో ఖిలా వరంగల్,తిమ్మాపూర్, చింతల్,ఏనుమాముల ప్రాంతాల రైతుల దగ్గరి నుండి 10సంవత్సరాల క్రితం భూ సేకరణ చేసిన విషయం తీలిసిందే.గత 10సంవత్సరాల నుండి నష్ట పరిహారం కోసం ఎదురు చూసిన రైతన్నలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తక్కువ కాలంలోనే సుమారుగా 250 మంది రైతులకు గాను 107 కోట్ల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసింది.దీంతో వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి,పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపి కడియం కావ్య లు ప్రత్యేక చొరవ తీసుకొని త్వరితగతిన రైతులకు నష్టపరిహారాన్ని ప్రభుత్వం ద్వారా ఇప్పించిన సందర్భంగా రైతులందరూ మంగళవారం కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డిని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.


## మృతుని కుటుంబ సభ్యులకు ఐదువేల ఆర్థిక సహాయం



**ఆలేరు ఆర్సీ,నవంబరు 26(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో మంగళవారం రోజు నిరుపేద కుటుంబానికి చెందిన మారుపాక వీరయ్య మరణించడం జరిగినది. వారి కుటుంబానికి కేహేచ్ఆర్ ఫౌండేషన్ అధినేత బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరదీప్ రెడ్డి సహకారంతో తాజా మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్ మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 5000 రూపాయలు వారి ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల స్వామి గౌడ్, జిల్లా నాయకులు ఉప్పల నరసింహ, మండల యూత్ ప్రధాన కార్యదర్శి నిమ్మన గోటి గణేష్, సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు తుమ్మలగూడెం సాయికిరణ్, నాయకులు భాష బోయిన యాదమల్లయ్య, మారుపాక పరశురాములు, మారుపాక ముత్తయ్య, కన్నెబోయిన శంకరయ్య, భాష బోయిన రాములు, నార్కట్పల్లి ఐలయ్య, నిమ్మల సత్తయ్య, వేట ప్రభాకర్ రెడ్డి, మారుపాక మల్లేశం, మారుపాక సత్తయ్య, మారుపాక నరేష్, మారుపాక యాదయ్య, మారుపాక యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గండ్రాతి నాగరాజు కుటుంబానికి అండగా ఉంటా

**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**





**వరంగల్,26నవంబర్,(తరంగాలు):** కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గండ్రాతి నాగరాజు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ,తాను అండగా ఉంటామని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు భరోసా ఇచ్చారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1,2వ డివిజన్ పరిధిలోని పెగడపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గండ్రాతి నాగరాజు అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మృతుడి నివాసానికి చేరుకొని భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని మనోధైర్యం కల్పించారు.తదనంతరం అదే గ్రామానికి చెందిన గండ్రాతి కార్తీక్,దామెర శ్రీను లు అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేవరకొండ అనిల్,ఎం. రవి యాదవ్, చార్లెస్ నందకిషోర్, సారంగపాణి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలను పరిష్కరించాలి

**–ఎంసిపిఐ జిల్లా కమిటీ సభ్యుల డిమాండ్**



**కేసముద్రం,నవంబర్ 26,( తరంగాలు)** కేసముద్రం మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని భారత మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ఎం సి పి ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు మద్రిపెల్లి మొగిళి, జాటోత్ బిచ్యానాయక్ లు డిమాండ్ చేశారు. కేసముద్రం మండలంలోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంసిపిఐ ఆధ్వర్యంలో కేసముద్రం తహసీల్దార్ ఆఫీసులో ఆర్ఐ బాబు కు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని ఆసరా పింఛన్లు తీసుకుంటున్న వృద్ధులు, వితంతు, ఒంటరి, గీత కార్మికుల పింఛన్లను రూ. 4వేలకు పెంచాలని కోరారు. వికలాంగులకు రూ. 6వేల ఆసరా పింఛను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన రైతు భరోసా డబ్బులను రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని అన్నారు. రైతు రుణమాఫీని అర్హులందరికీ పూర్తిగా అమలు చేయాలని కోరారు. రూ. 2లక్షలకు పైన రుణాల మాఫీ కోసం వేలాది మంది రైతులు ఎదురు చూస్తున్నారని, వెంటనే రూ. 2లక్షల పైనున్న రైతులకు కూడా రుణమాఫీ వర్తింపజేసి, వారి లోన్ రీ షెడ్యూల్ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన విధంగా మహిళలకు నెలకు రూ. 2500 ఇవ్వాలని కోరారు. కొత్త రేషన్ కార్డుల కోసం వేలాదిమంది ఎదురుచూస్తున్నారని వీరికి వెంటనే కొత్త రేషన్ కార్డులను ఇవ్వాలని అన్నారు. కొత్త పింఛన్ల కోసం అర్హత సాధించిన వారు వేలమంది ఉన్నారని, వారంతా దరఖాస్తులు చేసుకుని నాలుగేళ్లుగా ఎదురుచూస్తున్నారని అన్నారు. వెంటనే కొత్త ఆసరా పింఛన్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉల్లి రాజేశ్వరరావు, కీర్తి సదామోహన్, దయ్యాల కుమారస్వామి, గుండు లక్ష్మీ నర్సయ్య, కందుకూరి రమేష్ చారి పాల్గొన్నారు.

# సన్నాలుకు 500బోనస్ రావడంతో కృతజ్ఞతలు తెలిపిన మహిళా రైతు లక్ష్మి



**పాలేరు,26నవంబర్,తరంగాలు:** రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసిన సన్నరకం దాన్యానికి క్వింటాలుకు 500 బోనస్ ఇవ్వడంతో మహిళా రైతు యడవల్లి లక్ష్మి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపింది. ప్రభుత్వం ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తుంది. అందులో భాగంగానే రైతులకు సన్నరకం ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రకటించింది. ఇచ్చిన హామీ ప్రకారం కొనుగోలు కేంద్రాల్లో అమ్మిన మూడు రోజుల్లోనే సన్నరకం ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయలు మూడు రోజులలో రైతుల ఖాతాలో జమ చేశారని నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామానికి చెందిన యడవల్లి లక్ష్మి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పురుగుమందుల ఎరువుల, విత్తన వ్యాపారులతో సమీక్ష సమావేశం

**కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత**





**పాలేరు ఆర్సీ,26 నవంబర్( తరంగాలు)** పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం కూసుమంచి రైతువేదికలో పురుగుమందుల, ఎరువుల,విత్తన వ్యాపారులతో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డీలర్లు అందరూ విత్తన చట్టం, పురుగు మందుల చట్టం,ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ వంటి చట్టాలకు లోబడి వ్యాపారం చేయాలని సూచించారు. ప్రతి ఒక్క షాపులో తప్పనిసరిగా లైసెన్సులను డిస్ప్లే చేయాలని,స్టాకు బోర్డు,ధరల పట్టికను ప్రదర్శించాలని,స్టాక్ రిజిస్టర్లను విధిగా రోజువారీగా అప్డేట్ చేయాలని,లైసెన్స్ నందు పిసిలు,ఓఫామ్ లు జతపరచుకోవాలని,పివోఎస్ మెషిన్ లో ఉన్న బ్యాలెన్స్ గ్రౌండ్ బ్యాలెన్స్ సరితూగాలని సూచించారు. ఎవరైనా ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు అమ్మినట్లు సమాచారం వస్తే వారిపై సంబంధిత చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విత్తనాలకు సంబంధించి జిఓటి రిపోర్ట్స్,విత్తన తయారీదారు యొక్క లైసెన్స్,సోర్స్ సర్టిఫికేట్ తప్పనిసరిగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, టెక్నికల్ ఏవో అరుణ,మండలంలోని పురుగుమందుల,ఎరువుల,విత్తన డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీహెచ్ఎస్ కి పదివేల ఆర్థిక సహాయం అందించిన శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్





**–కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి**

**ఆలేరు ఆర్సీ, నవంబరు 26(తరంగాలు) :** స్వచ్ఛంద సంస్థల సేవలు ప్రభుత్వ పాఠశాలలకు అవసరం అని మోటకొండూరు మండల విద్యా అధికారి కేతిరెడ్డి రఘురాం రెడ్డి అన్నారు. శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి ప్రథమ పుత్రుడు కంది శశిధర్ రెడ్డి 7వ వర్ధంతి సందర్భంగా మోటకొండూరు మండల కేంద్రంలో జెడ్పీ హెచ్ ఎస్ పాఠశాలకు వారి కుమారుడి జ్ఞాపకార్థంగా పాఠశాల అభివృద్ధి కోసం 10,000 (పదివేల) రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల విద్యా అధికారి ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేతిరెడ్డి రఘురాంరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలకు ఫౌండేశన్, స్వచ్ఛంధ సంస్థల సేవలు అవసరం అని అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలకు ఆర్థిక సహాయం అందివ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మీలాంటి ఫౌండేషన్ వారి సహకారం వల్ల ప్రభుత్వ బడిలో చదివే విద్యార్థులకు మేలు జరుగుతుందనీ అన్నారు. మండల వ్యాప్తంగా మీ ఫౌండేషన్ నిర్వహించే కార్యక్రమాలకు మా సహకారం ఉంటుదని అన్నారు. మరో ముఖ్య అతిథిగా పాల్గొన్న కవి గాయకులు చేయుత ఫౌండేషన్ చైర్మన్ వాకిటి రాంరెడ్డి మాట్లాడుతూ మోటకొండూరు ప్రభుత్వ పాఠశాలలో 250 మందికి పైగా విద్యార్థులు ఉండడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థులకు చదువు,క్రమ శిక్షణ,తెలుగు భాషపై వివరించారు. తమ కవిత్వంతో ,పాఠశాల విద్యార్థులను, ఉపాధ్యాయ బృందాన్ని పాటలుగా మలిచి అందరినీ అలరించారు. కీ,,శే,, కంది శశిధర్ రెడ్డిపై తాము స్వయంగా రచించి పాడిన పాటను మైక్ ద్వారా వినిపించారు. పదవతరగతి పరీక్షల్లో అందరు 10/10 తెచ్చుకోవాలని అన్నారు. వంద శాతం ఉత్తీర్ణత పాఠశాలలు రావాలని సూచించారు. పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు చేయూత, శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో బహుమతులు, ప్రైజ్ మనీలు,అందజేస్తామని తెలిపారు. శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ కంది చంద్రకళ వెంకట్ రాం రెడ్డి మాట్లాడుతూ మా కుమారుడిని ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలో చూసుకుంటున్నాం అన్నారు. ప్రభుత్వ పాఠశాల బలోపితం లక్ష్యంగా మా ఫౌండేషన్ పని చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు తెలుగు భాష గురించి చక్కని పాట పాడారు, విద్యార్ధులు ఇంగ్లీష్ లో అద్భుతంగా మాట్లాడి,తెలుగులో కవిత్వాలు పాడి శశిధర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వారికి నివాళులు అర్పిస్తూ 2 నిమిషాలు మౌనం పాటించి కార్యక్రమం ముగించారు. ఈ కార్యక్రమంలో మోటకొండూరు జెడ్పీహెచ్ ఎస్ పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ .పి.ఓ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగపర్చుకోవాలి.

**–వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డా.భూక్యా మురళీ నాయక్**



**కేసముద్రం, నవంబర్ 26,( తరంగాలు)** :కేసముద్రం మండలం కేంద్రంలోని కే సముద్రం రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మహబూబాబాద్ శాసనసభ్యులు మురళి నాయక్ ప్రారంభించారు గ్రామంలో అన్నదాతల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ద్వేయంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగపర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసముద్రం మండలంలోని రైతులందరూ కలిసి ఒక రైతు ఉత్పత్తిదారుల సంస్థగా ఏర్పడి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు రైతులందరూ ధాన్యం కొనుగోలు కేంద్రంలో వడ్లను అమ్ముకొని ప్రభుత్వపు మద్దతు ధర పొందాలని రైతులందరూ సహకారంతోటే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేయించామని రైతులు ఈ కేంద్రాన్ని సద్వినియోగపరుచుకోవాలని రైతులను కోరారు. రైతు సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ద్వేయం అని తెలిపారు. అన్నదాతలు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు, మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు, రైతులను రాజు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం రైతు ఉత్పత్తి దారుల సంస్థ చైర్మన్ సొల్లేటి జైపాల్ రెడ్డి , ,డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, సంస్థ డైరెక్టర్ సంకు శ్రీపాల్ రెడ్డి,ఎస్సై మురళీధర్ రాజ్, బండి వెంకన్న, జూకంటి కుమారస్వామి, శాఖగంటి శ్రీనివాస్, మండల పార్టీ నాయకులు,డైరెక్టర్లు, జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంజెఎఫ్ ఆధ్వర్యంలో గ్రంధాలయ చైర్మన్ అవేస్ చిస్తీకి ఘన సన్మానం



**ఆలేరు ఆర్సీ, నవంబరు 26(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంధాలయం చైర్మన్ గా నూతనంగా నియామకమైన భువనగిరి పట్టణానికి చెందిన యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్చార్జ్ ఎండి అవేజుర్ర హేహమాన్ చిస్తీకి మంగళవారం జిల్లా కేంద్రంలో మైనార్టీ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి షానూర్ ఆధ్వర్యంలో స్థానిక ఏఎమ్ఆర్ షాదిఖానా ఆవరణలో జరిగిన కార్య క్రమంలో గ్రంధాలయ చైర్మన్ అవేస్ చిస్తీని పూల మలాలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మైనార్టీ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎండి ఇంతియాజ్ అహ్మద్,ప్రధాన కార్యదర్శి షానూర్ బాబాలు మాట్లాడుతూ మైనారిటీ నాయకులు అవేజ్ కు గ్రంధాలయ చైర్మన్ పదవి రావడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సారథ్యంలో ఒక మైనార్టీ యువకుడికి గ్రంధాలయ చైర్మన్ గా నియమించడం హర్షనీయమన్నారు. నూతనంగా నియమకమైన యువకుడు అవేస్ చిస్తీ జిల్లా వ్యాప్తంగా మైనార్టీల సమస్యలపై దృష్టి సారించి వాటిని పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు. ఎంజెఎఫ్ రాష్ట్ర నాయకులు,సీనియర్ జర్నలిస్టులు మహ్మద్ రఫీ, మహమ్మద్ షరీఫ్, మహమ్మద్ ఇబ్రహీం, మమ్మద్ ఖుర్షీద్ పాష, చిన్న బత్తిని మత్యాస్ లు మాట్లాడుతూ మైనారిటీ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేయాలని గ్రంధాలయ చైర్మన్ ను కోరారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో భూత్ బంగ్లాను తలపిస్తున్న ఎమ్మార్ షాదిఖానాను ఆధునికరించి కనీస మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. దీనిపై స్పందించిన గ్రంధాలయ చైర్మన్ అవేస్ చిస్తీ మాట్లాడుతూ షాదిఖానా ఆధునీకరణ పనుల గూర్చి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎంతో ఆత్మీయతతో తనను సన్మానించిన ఎంజెఎఫ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజెఎఫ్ సభ్యులు ఇస్తియాక్ బురాన్,జహంగీర్ జాకిర్, సుజావొద్దీన్,ఉస్మాన్, ఉస్మాన్, అఫ్జల్, రెహమాన్, ఫెరోజ్, సిరిల్ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# అంగన్వాడి భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన..



-ప్రజా పాలనలోనే అభివృద్ధి సాధ్యం...
-ఎమ్మెల్యే మురళి నాయక్



**కేసముద్రం, నవంబర్ 26,( తరంగాలు)**
కేసముద్రం మండలం కేసముద్రం విలేజ్ లో ఏన్ఆర్ఈజిఎస్ నిధులతో 12 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ అని గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఇవాళ తీసేలా అప్పుల రాష్ట్రంగా మార్చి ప్రజల నెత్తిన గుదిబండ మోపిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలు తప్పకుండా అమలుపరుస్తుందని ఎవరు ఎన్ని మాటలు చెప్పిన నమ్మవద్దని ప్రజలకు హితువు పలికారు. అలాగే సంక్షేమ పథకాలలో మహిళలకు పెద్దపీట వేస్తుందని అదే క్రమంలో అంగన్వాడి సొంత భవనాల కొరకు ప్రత్యేక నిధులు కేటాయించిందని ఇక్కడ నిర్మించే అంగన్వాడీ కేంద్రానికి గాను 12 లక్షల రూపాయల వ్యయంతో భవనం నిర్మాణం చేపట్టిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, ఎంపిడిఓ జె క్రాంతి, డిప్యూటీ తహసీల్దార్ ఎర్రయ్య , ఎం పి ఓ ప్రసాద్ రావు , గ్రామ కార్యదర్శి రాజు, డి ఈ రాంబాబు, ఏ ఈ మానస, విద్యాసాగర్ ,,వేముల శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు కత్తెరసాల శ్రీనివాస్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సంకేపల్లి నారాయణ రెడ్డి, బైరు వెంకన్న , మాసాడి శ్రీనివాస్ , కమటం సూరయ్య, చింతకుంట్ల యాదగిరి,మాజీ ఉపసర్పంచ్ పందుల సారయ్య గ్రామ కమిటీ అధ్యక్షులు,మండల నాయకులు,జిల్లా నాయకులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలి





-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు

**చెన్నారావుపేట,26నవంబర్,తరంగాలు న్యూస్:**
వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి వచ్చే రోగులకు ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అన్నారు.మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు వరంగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఖానాపూర్, చెన్నారావుపేట లలో పర్యటించి ఉద్యోగులు ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించారు.ప్రతి మంగళ వారం మహిళలకి ప్రత్యేకంగా పరీక్షలు చేసి మందులు ఇవ్వడం,అవసరం ఐతే హయ్యర్ సెంటర్ కి రేఫర్ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సాధారణంగా చలికాలంలో చిన్నపిల్లలు,వృద్ధులు అనారోగ్య సమస్యలు ముక్కు కారడము,అస్తమ,శ్వాస కోస వ్యాధులు, హార్ట్ఎటాక్స్,చర్మ సంబంధిత వ్యాధులు వంటివి ప్రభలే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిన్న పిల్లలకు,వృద్ధులకు షెటర్స్,గ్లౌజెస్, దుప్పట్లు నిండుగా కప్పుకొని చలికి గురి కాకుండా ఉండాలని కోరారు.ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా,శిశు సంరక్షణ,ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరారు.సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని కోరినారు.ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని సూచించారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించారని, సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ అరుణ్ చంద్ర,డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ జ్యోతి,డాక్టర్ సరోజ,పల్లె దవాఖానా డాక్టర్లు, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ అనిల్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్,సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





-చెక్కులను పంపిణీ చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**పర్వతగిరి,26నవంబర్,(తరంగాలు):**
పర్వతగిరి మండల పరిధిలోని కల్యాణ లక్ష్మి,షాదిముభారక్ 39 మంది లబ్దిదారులకు సుమారు 39 లక్షల 4వేల 524 రూపాయల విలువ గల చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మంగళవారం పంపిణీ చేశారు.అనంతరం పర్వతగిరి మండల పరిధిలోని పలు గ్రామాలలో అనారోగ్యానికి గురైన వారు సిఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన 64 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) సుమారు 20 లక్షల 20 వేల 500 రూపాయల విలువ గల చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. అనంతరం మొదటిసారి ఎమ్మార్వో కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా ఎమ్మార్వో,కార్యాలయ సిబ్బంది ఎమ్మెల్యే ను గజమాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలను అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యమన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఎన్నికలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల వరకు ఉన్న రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికే దక్కిందన్నారు. రాష్ట్రంలో ఉన్న పేదలను అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు పోతున్నామని అన్నారు.అలాగే మీకు ఏ సమస్య ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ నెంబర్ కి కాల్ చేసి మీ సమస్యను మాకు తెలియజేస్తే సత్వరమే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.రుణమాఫీ కానీ రైతులు ఎవరు అధైర్య పడవద్దని,ప్రతిపక్షాలు చెప్పే చెప్పుడు మాటలు పట్టించుకోవద్దని,మీకు ఏ సమస్య ఉన్న నా డయల్ యువర్ ఎమ్మెల్యే 80961017107 నెంబర్ కి ఫోన్ చేసి నా దృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# భారత రాజ్యాంగం ను పరిరక్షించుకుందాం

-సునార్కర్.రాంబాబు నేతకాని మహార్ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు



**చెన్నూర్, నవంబర్ 26. (తరంగాలు):**
భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా. ఈ రోజు భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నేతకాని మహార్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సునర్కర్.రాంబాబు నేతకాని పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పౌరుడిలో భాతర రాజ్యాంగ స్పూర్తిని కలిగించాలని రాజ్యాంగ పఠనం చేసే విధంగా అన్ని సంఘాల వారు యువకులను, విద్యార్థులను ప్రోత్సహించాలని కోరారు. భారత రాజ్యాంగంవల్ల స్వేచ్ఛ, ఫలాలను ప్రస్తుతం మనం అనుభవిస్తున్నామని అన్నారు. భారత రాజ్యాంగం అన్ని కులాల వారుకి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ప్రజల హక్కులు, విధుల గురించి క్షుణ్ణంగా వివరించడ జరిగిందని, భావితరాలకు మన రాజ్యాంగం ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. రాజ్యాంగం అత్యున్నత విలువలతో కూడుకున్నది. ప్రజలు, కుల, మత, భాష, లింగ, ప్రాంత, జాతి మొదలైన తారతమ్యాలు లేకుండా అందరూ సమానమేనని రాజ్యాంగం పునరుద్ధరించింది. కారాజ్యాంగ దినోత్సవాన్ని 'సంవిధాన్ దివస్' అని జాతీయ న్యాయ దినోత్సవం అని కూడా పిలుస్తారు. ఈ కార్యక్రమంలో నేతకాని మహార్ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షుడు అనపర్తి. యువరాజ్,నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జుమ్మిడి.గోపాల్ జిల్లా అధికార ప్రతినిధి కొండ గొర్ల. శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షుడు బెడ్డల. లక్ష్మీనారాయణ, లక్ష్మణ్, సికిందర్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించి,ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించాలి

-డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ మోహన్ సింగ్
-వర్ధన్నపేట సబ్ సెంటర్ ఆకస్మిక తనిఖీ



**వర్ధన్నపేట, 26నవంబర్,తరంగాలు:**
ప్రజలకు మెరుగైన వైద్యం అందించి,ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించాలని డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ మోహన్ సింగ్ అన్నారు.వర్ధన్నపేట సబ్ సెంటర్ ను వరంగల్ డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మోహన్ సింగ్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్,స్టాఫ్ తో ఆయన మాట్లాడుతూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి పాటుపడాలని తెలిపారు.అనంతరం ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించారు.జాతీయ ఆరోగ్య ఆల్ ప్రోగ్రామ్స్ 100శాతం టార్గెట్ రీచ్ కావాలని స్టాప్,డాక్టర్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో సబ్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక,ఆశా కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# కట్టు కాలువ మరమ్మత్తులు,పశువుల కొట్టం పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన





**ఐనవోలు,26నవంబర్,(తరంగాలు):**
ఐనవోలు మండల పరిధిలోని కక్కిరాలపల్లి గ్రామ సమీపంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు సందర్భంగా మంగళవారం పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసా ద్వారా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద సుమారు 1లక్ష 50వేల రూపాయల నిధులతో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కట్టు కాలువ మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మహనీయుల సేవలను స్మరించుకుంటూ ప్రతిజ్ఞ చేశారు.అనంతరం అదే గ్రామ సమీపంలోని సుమారు 1లక్ష రూపాయలతో పశువుల కొట్టంకి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సమ్మెట మహేష్,రాష్ట్ర నాయకులు రాయపురం సాంబయ్య,ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అధికారులు,ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

## ప్రజా పాలన విజయోత్సవాలలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ శంకుస్థాపన



**అడవిదేవులపల్లి,26నవంబర్, తరంగాలు:**



ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని బాలెంపల్లి గ్రామంలో పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ గ్రామీణ అభివృద్ధిశాఖ అభివృద్ధి పనులను, సీసీ రోడ్ల పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన,ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి కావొస్తోందని ఈ ఏడాది కాలంలో అప్పుల కుప్పగా ఉన్న మన రాష్ట్రాన్ని ఒక్కొకటిగా సరిచేసుకుంటూ ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలను విజయవంతంగా అందించడం జరుగుతుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ,గ్రామీణ అభివృద్ధి జరగాలి అంటే కేవలం అది ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యం అవుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్,సీనియర్ నాయకులు స్కైలాబ్ నాయక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షులు బాలు నాయక్,కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మన్ కంచుకొమ్ముల శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు నివాళులర్పించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వర్ధన్నపేట,26నవంబర్, (తరంగాలు):**



భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా వర్ధన్నపేట టౌన్ లోని అంబేద్కర్ సెంటర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పూలమాల వేసి ఆ మహనీయుడు దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ న్యాయం,స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందిస్తూ రూపొందించబడిన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న ఆమోదించబడిన సందర్భంగా సామాజిక న్యాయం, విలువలకు పెద్దపీట,ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించిన రూపకర్తలను స్మరిస్తూ దేశ ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండీ చోటే బాయ్,జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్,పర్వతగిరి మాజీ జెడ్పీటీసీ సింగులాల్,మైదం బుచ్చిమల్లు,బొక్కల గూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశాంత్,కాంగ్రెస్ పార్టీ నాయకులు నాంపెల్లి రవీందర్,మహిళా మండల నాయకురాలు తీగల సునీత గౌడ్, కట్ర్యాల గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి సతీష్ గౌడ్,మైనార్టీ మండల నాయకులు ఎండీ వర్షిథ్,తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్



**నల్లబెల్లి,నవంబర్ 26 (తరంగాలు):**



ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ ప్రారంభించారు.మంగళవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని నల్లబెల్లి,రేలకుంట,లింకాలపల్లి గ్రామాలలో ఐకెపి కొనుగోలు కేంద్రాలను నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, తహసిల్దార్ ముప్పు కృష్ణ,ఐకెపి ఎపిఎం సునీత లు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్లు వైనాల అశోక్,ఇస్తారు శేఖర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి,మార్కెట్ డైరెక్టర్ జ్యోతి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం,సురేష్, ఎర్రబెల్లి రఘుపతిరావు,వెంగల్దాసు రమేష్,జంగిల్ మోహన్,తేజావత్ సమ్మయ్య నాయక్,వైనాల పవన్,మాజీ సర్పంచులు,గ్రామ నాయకులు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# దేహానికే కాదు,ఇక్కడ సమాజానికి వైద్యం చేయబడును





**-కోడిగుడ్డు సైజ్ నుండి అభివృద్ధి పనుల వరకు**

**-10 నెలల పాలన లోనే సంచలనం సృష్టిస్తున్న మహిళా ఎమ్మెల్యే**

**-కంటికి కనిపించిన ప్రతీ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇస్తున్న సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం సత్తుపల్లి:**

ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అంటారు. అదే ఒక ప్రజా ప్రతినిధి చదువు ఆ ఊరికి ఆ ప్రాంతానికి వెలుగు నివ్వడమే కాదు ఇతర నాయకులకు ప్రజా ప్రతినిధులకు స్ఫూర్తినిచ్చి దేశానికే వెలుగుగా మారింది. అదే ఓ అంకిత భావం సేవా గుణం కలిగిన వ్యక్తి చదువు అయితే ఆ వ్యక్తికి ప్రభుత్వంలో ప్రాధాన్యం ఇచ్చి ఊరిని ఉద్ధరించే అవకాశం ఇస్తే అద్భుతాలు చేసి చూపించగలరు.ఇవన్నీ కలగలిపిన వ్యక్తే సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. వైద్యురాలిగా ప్రజలకు నిస్వార్థం గా సేవలందిస్తూ.. అత్త మామల స్ఫూర్తితో, భర్త ప్రోత్సాహంతో సేవా రంగాల్లో తనదైన ముద్ర వేసుకుని మంచికి మారు పేరు గా కుడిచేతితో చేసిన మంచి ఎడం చేతికి కూడా తెలియకుండా ఆత్మ సంతృప్తి కోసం,అభాగ్యులకు ఆసరా నిలబడడమే ధ్యేయంగా సాగిపోతున్న ఆమె జీవితంలో అనుకోకుండా ఎమ్మెల్యే అయ్యే అవకాశం వచ్చింది.అప్పటి వరకు ప్రజా సేవే పరమావధిగా,భర్త చాటు భార్యగా గుభనంగా తనపని తాను చేసుకుంటూ వెళ్లిన డాక్టర్ రాగమయి అనుకొని పరిస్థితుల్లో ఎమ్మెల్యేగా మారడంతో ఆమె చేస్తున్న అద్భుతాలు చేయాలనుకున్న పనులు విని ఎమ్మెల్యే ను అభినందించకుండా ఉండలేం.ఈ పేరు సత్తుపల్లి నియోజకవర్గంలో దాదాపు వినని వారు ఉండరనడం అతిశయోక్తి కాదు. సత్తుపల్లి పట్టణానికి చెందిన డాక్టర్ మట్టా రాగమయి ఒకప్పుడు ప్రభుత్వ వైద్యురాలు.
సత్తుపల్లి, దమ్మపేట,అశ్వరావు పేట, కల్లూరు ప్రాంతాల్లో..పలు రిమోట్ ఏరియాల్లో సేవలదించారు.ఉన్నత విద్యావంతుల కుటుంబానికి చెందిన రాగమయి అత్త మట్టా ఆరోగ్యమ్మ వైద్యురాలే కాక గొప్ప సంఘ సేవకురాలు. ఎంతో మంది నిరుపేదలకు వైద్య సహాయం అందించి ఆమె పేదల డాక్టరుగా పేరు గాంచారు. ఆపత్కాలంలో అభాగ్యులకు, విద్యార్థులకు, వ్యాధిగ్రస్తులకు లకు అండగా నిలుస్తూ అందరికీ ఆప్తురాలయ్యారు.అత్త సేవానిరతిని, సమాజ సేవ పట్ల అంకిత భావాన్ని దగ్గరనుండి చూసిన రాగమయి ఆమె స్ఫూర్తితో సేవకు పునరంకితం అయ్యారు.దాంతో అత్త అరోగ్యమ్మ తదనంతరం ఆమె సేవలను రాగమయి కొనసాగిస్తూ వస్తున్నారు.వ్యవసాయ శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష..మహబూబ్ నగర్ సదస్సు మూడు రోజులపాటు జరపాలని ఆదేశం.వైద్య వృత్తి నుండి ప్రజా ప్రతినిధిగా వైద్యురాలిగా సమాజం పట్ల ఎంతో అవగాహన ఉన్న డాక్టర్ మట్టా రాగమయి సమాజంలోని ఆర్థిక అసమానతలు, పేదరికం,నిరుద్యోగం,యువతరం, మహిళల సమస్యల పట్ల ఎంతో కలత చెందేవారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి వెళ్ళడం ద్వారా సమాజానికి మరింత సేవలందించ



వచ్చునే లక్ష్యంతో 2014 లో తన ఉద్యోగానికి రాజీనామా చేసి భర్తను అసెంబ్లీకి పంపించాలనే ఉద్దేశ్యంతో వైసీపీ నుండి పోటీ చేసిన భర్త మట్టా దయానంద్ కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కానీ అక్కడ సండ్ర వెంకటవీరయ్య గెలుపుతో కొంత నిరుత్సాహానికి గురయినా నిత్యం ప్రజల్లో ఉంటూ,ప్రజా సేవను కొనసాగిస్తూ ముందుకు సాగారు.2023 ఎన్నికల్లో తనకు కాంగ్రెస్ పార్టీ నుండి సత్తుపల్లి ఎమ్మెల్యే గా పోటీ చేసే అవకాశం రావడంతో అక్కడి సిట్టింగ్ ఎమ్మెల్యే పై అత్యధిక మెజారిటీ తో విజయం సాధించి,ఒక మహిళా ఎమ్మెల్యే గా తనదైన శైలి లో మార్పులకు శ్రీకారం చుడుతూ, పాలనలోనూ వైవిధ్యాన్ని చూపిస్తున్నారు.తనదైన ప్రత్యేకతతో ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తూ ఫలితాలు సాధిస్తున్నారు.10 నెలల పాలనలో సాధించిన విజయాలు ఇంట గెలిచి రచ్చ గెలవాలన్న సామెతను రాగమయి అక్షరాల నిజం చేస్తూ,సత్తుపల్లి పట్టణంలో మొదటగా సింగరేణి ప్రభావిత సమస్యలపై దృష్టి సారించారు. ఇక్కడ బాంబ్ బ్లాస్టింగ్ లతో కూలిన,మరత్తులకు గురైన గృహాలను సందర్శించారు.సింగరేణి సమస్యలపై అసెంబ్లీ లో తన గళం వినిపించారు.ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులను,జిల్లా కలెక్టర్ ను సత్తుపల్లికి రప్పించి కృష్టారం,వెంగళరావు నగర్,ఎన్ టి ఆర్ కాలనీ,రేజర్ల ప్రాంతాల్లోని సింగరేణి బాధితుల సమస్యలను కళ్ళకు కట్టారు.దాంతో మంత్రుల సహకారంతో జరిపిన చర్చలతో దిగొచ్చిన సింగరేణి యాజమాన్యం ఇల్లు కూలిన వారికి కొత్త ఇల్లులు కట్టించేందుకు,పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లకు మరమ్మతులు చేయించేందుకు ముందుకొచ్చింది. ఇప్పటికే ఆ పనులు ప్రారంభం అయ్యాయి. ఇది ఒక ఎమ్మెల్యేగా సాధించిన మొదటి విజయం.అంతటితో ఆగలేదు ఎమ్మెల్యే. సింగరేణి పొల్యూషన్ తో వివిధ రకాల అనారోగ్యాలతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న అక్కడి కుటుబాల్లోని యువతకు సింగరేణిలో 80 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని పట్టుబట్టారు.దాంతో అదీ నెరవేరింది. అంతే కాదు మహిళల స్వయం సమృద్ధికి బాటలు వేసేందుకు వారికి వివిధ రకాల శిక్షణలు ఇప్పించేందుకు సింగరేణి సంస్థతో ఒప్పందం చేసుకున్నారు.ఆదిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి.మత్తు పై యుద్ధం దేశానికి వెన్నెముక అయిన యువత అభివృద్ధి పథంలో ముందుకు సాగాల్సింది పోయి గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలు కావడం చూసి చలించిపోయిన ఎమ్మెల్యే రాగమయి పోలీస్ ల సహకారంతో మత్తు పదార్థాలపై సమరశంఖం పూరించారు. దాని ఫలితంగా జరిపిన వివిధ దాడుల కారణంగా 80 శాతం గంజాయి రవాణాను నివారించగలిగారు. విద్యపై పర్యవేక్షణ ప్రగతికి విద్యే కారణం అని నమ్మే రాగమయి విద్యార్థులకు నాణ్యమైన సౌకర్యాల కల్పనపై దృష్టి సారించారు. దాంతో తరచుగా ప్రభుత్వ పాఠశాలలను సందర్శించడం,వసతి గృహాలను తనిఖీలు చేయడం ప్రారంభించారు.హాస్టల్ లలో విద్యార్థులు కింద పడుకోవడం గమనించి వారికి బెడ్ లు,పరుపులు సమకూర్చుకోవడం కోసం 1.8 కోట్ల నిధులు మంజూరు చేశారు.అభివృద్దే మంత్రం గా తనకు పదవి వచ్చిన నాటి నుండి గత 10 నెలలుగా అన్ని రంగాల్లోనూ తనకు ఓటు వేసి గెలిపించిన ప్రజల అభివృద్దే ప్రధాన ఎజెండాగా ముందుకు దూసుకుపోతున్న ఎమ్మెల్యే రాగమయి యువతను చెడు వ్యసనాల నుండి బయటపడేందుకు అవేర్ నెస్ క్యాంపులు నిర్వహిస్తున్నారు.పేకాట, గంజాయి,మట్టి, ఇసుక మాఫియా నిర్మూలించి ఆదర్శ సత్తుపల్లి ఆవిర్భావానికి విశేష కృషి చేస్తున్నారు.మహిళల కోసం ఒక మహిళ కష్టం మరో మహిళకే తెలుస్తుందంటారు. తన నియోజకవర్గం లోని వివిధ సమస్యలతో బాధపడే మహిళల్ని ప్రత్యక్షంగా గమనించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి ముందుగా వారిని అనారోగ్య సమస్యలనుండి కాపాడడం కోసం హెల్త్ క్యాంప్ లు నిర్వహిస్తున్నారు. తమ కుమార్తె జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఆశ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఎంతో మంది విద్యార్థుల ఉన్నత చదువులకు సాయం అందిస్తున్నారు. ఆమె సాయం తో చదువుకున్న వారిలో డాక్టర్లు, ఇంజనీర్ లు ఉన్నారంటే ఆమె విశాల దృక్పథాన్ని అర్థం చేసుకోవచ్చు. అంతే కాదు తమ క్లినిక్ తరుపున ఇప్పటి వరకు 30 వేల మంది నిరుపేదలకు హెల్త్ కార్డులు పంపిణీ చేసి ఉచిత వైద్యం అందిస్తున్నారు.కోవిడ్ సమయంలో ఉచిత సేవలు కోవిడ్ మహమ్మారి జనజీవనాన్ని అతలాకుతలం చేసిన సందర్భంలోనూ ప్రజలకు అండగా నిలిచిన మట్టా రాగమయి దయానంద్ దంపతులు ఎన్నో వేల కుటుంబాల్ని ఆదుకున్నారు. ఏకధాటిగా సంవత్సరం కాలం పాటు ప్రతీ రోజు తమ ప్రాంతం లో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. సమాజానికి వైద్యుల అవసరతను గుర్తించి తమ ముగ్గురు ఆడపిల్లలకు వైద్యవిద్యను అందిస్తున్నారు.అందులో పెద్దమ్మాయి ఎం బి బి ఎస్ పూర్తి చేయగా,కవలలైన ఇద్దరు అమ్మాయిలు ప్రస్తుతం నీట్ కోచింగ్ లో ఉన్నారు.కోడిగుడ్డు సైజ్ పెరిగింది,హాస్పిటల్ నిర్మాణం ఊపందుకుంది నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలు గమనిస్తూ ఉండే డాక్టర్ మట్టా రాగమయి అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు గర్భిణీ స్త్రీలకు పంపిణీ చేసే కోడిగుడ్డు సైజ్ చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. బయట మార్కెట్ లో లభించే గుడ్డు సైజ్ కి భిన్నంగా అంగన్వాడీ కేంద్రాల్లో గుడ్డు చిన్న సైజ్ లో ఉండడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇటీవల జరిగిన దిశా కమిటీ మీటింగ్ లో ప్రజా ప్రతినిధుల సాక్షిగా అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. అంతే కాదు సత్తుపల్లి లో నత్త నడకన సాగుతున్న ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు, రైతుల సమస్యలపై ప్రశ్నించారు. దాంతో వెంటనే స్పందించిన ఎంపీ రఘురాం రెడ్డి తక్షణమే సమస్యలు పరిష్కరించాల్సిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దాంతో రోజుల వ్యవధిలోనే ఆసుపత్రి నిర్మాణ పనులు వేగం పుంజుకోవడమే కూడా అంగన్వాడీ ల్లో గుడ్డు సైజు పెరిగిందని నవ్వుతూ చెప్పిన రాగమయి చిన్న విషయాలే అనుకొని నిర్లక్ష్యం చేయకుండా తన కంటికి కనిపించిన ప్రతీ సమస్యను పరిష్కరిస్కరించడమే ధ్యేయంగా పని చేస్తానని కృత నిశ్చయంతో చెపుతున్నారు సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్.

# నేడు ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల చలో హైదరాబాద్

**-కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ రాష్ట్ర కార్యాలయానికి తరలి రావాలి**

**-జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా**

**వరంగల్ జిల్లా ప్రతినిధి,26 నవంబర్,తరంగాలు:**

నేడు మధ్యాహ్నం 12 గంటలకు ఎన్ హెచ్ ఎం ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయానికి



జాతీయ ఆరోగ్య మిషన్ అల్ ఉద్యోగుల క్యాడర్ ఫిక్సేషన్,రెగ్యులర్ ఉద్యోగుల యొక్క బేసిక్ వేతనం కొరకై క్యాడర్ ఒక్కరు చొప్పున రావాలని పిలుపునిచ్చారు.ఏఐటియూసి ఆధ్వర్యంలో కార్మికుల హక్కుల సాధనకై నిర్వహించే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.ఎన్.హెచ్.ఎంలో వివిధ బాగాల్లో 78 క్యాడర్స్ లో పనిచేస్తున్న 17514 ఉద్యోగులను అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఉద్యోగుల సమస్యల శాశ్వత పరిష్కారం కొరకు క్యాడర్ ఫిక్సేషన్,బేసిక్ పే వేతనం గురించి హాజరు కావాలన్నారు.ప్రతి క్యాడర్ కు ఒక్కరు చొప్పున 78 క్యాడర్స్ ఉద్యోగులు 78 మంది పాల్గొని విజయవంతం చేయాలని ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు పిలుపునిచ్చారు.

# తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**-రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని డీసీఎంఎస్ చైర్మన్ రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం పాల్వంచ మండల పరిధిలోని జగన్నాధపురం నాగారం కాలనీ పంచాయతీలలో జరిగిన ఉపాధి హామీ పథకం పనులను కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన గ్రామసభలో కొత్వాల మాట్లాడుతూ.... మహిళా శక్తి ఉపాధి భరోసా కింద ఉపాధి హామీ పథకం నుండి కోళ్ల పెంపకం షెడ్లు, గేదెల షెడ్లు, అజోల్ల గడ్డి పెంపకం, పండ్ల మొక్కల పెంపకం, వంటి పథకాలు మహిళలకు అందించడం జరుగుతుందన్నారు. మహిళల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ప్రభుత్వ పథకాలను అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వి.చంద్రమౌళి డి ఎల్ పి ఓ రమణారావు, ఎంపీడీవో(ఎఫ్ఎసి) & ఎంపీవో బొగ్గ నారాయణ, మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రం శెట్టి ముత్తయ్య, నందా నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఏ.పీ.వో పోరండ్ల రంగా,ఏ.పి.ఎం రాంబాబు, ఈసీ పుల్లయ్య,కార్యదర్శులు సాయిరాం, శ్రీహరి ఉపాధి హామీ సిబ్బంది లక్ష్మి, శంకర్,కాంగ్రెస్ నాయకులు వై. వెంకటేశ్వర్లు, కొండం పుల్లయ్య, బండపల్లి వెంకటనారాయణ,సేవియా, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు బేడీలు వేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది

**-బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డివి సిగ్గులేని వ్యాఖ్యలు**
**-రైతులను అప్పుల పాలు చేసిందే బిఆర్ఎస్**
**-దేశ చరిత్రలోనే మొట్ట మొదటి సారి రూ.2 లక్షల ఋణమాఫీ చేసింది కాంగ్రెస్**
**-మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు కుల్ల యాకాంతం**




**వర్ధన్నపేట ప్రతినిధి ,26నవంబర్,(తరంగాలు):** కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో రైతులకు బేడీలు వేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది,అలాంటి పార్టీ రైతులపై ప్రేమ ఒలకబోయడం సిగ్గు చేటని వర్ధన్నపేట మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు కుల్ల యాకాంతం అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యాకాంతం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కన్నతల్లి లాంటి పార్టీని వదిలి పక్క పార్టీల పంచన చేరి సిగ్గులేని మాటలు మాట్లాడుతున్న కౌశిక్‌రెడ్డి చరిత్ర తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పులు చేసిన మాట గుర్తు చేస్తే అదేదో తప్పైనట్లు చెప్పున్న కౌశిక్‌రెడ్డి రైతులకు ఏం చేయడానికి అప్పులు చేశారో చెప్పే దమ్ముందా..? అని ప్రశ్నించారు.రాష్ట్రంలో రైతులు సబ్బండ వర్గాల ప్రజలు ఆశిర్వాదంతో అధికారంలోక వచ్చి ప్రజాపాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం దేశ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఒకేసారి రూ. 2 లక్షల రూపాయల ఋణమాఫి చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని అన్నారు.గత ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని తుంగలో తొక్కి రైతులను అప్పుల పాలు చేసిన బీఆర్ఎస్ నాయకులు నేడు అదే ఋణమాఫీపై మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు.లక్షలాది మంది రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ఋణమాఫీ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి అండగా నిలుస్తుండడంతో బీఆర్ఎస్ నేతలకు మింగుడుపడడం లేదని అందుకే పనికిరాని విమర్శలు చేస్తూ నవ్వుల పాలౌతున్నారని ఎద్దేవా చేశారు.ఉమ్మడి రాష్ట్రంలో గాని తెలంగాణ ఏర్పాటు జరిగి గత 10 ఏండ్ల పాలనలో గాని రైతులకు సంబంధించిన వ్యవసాయ మార్కెట్ కమిటీలలో రైతుల బాదలు తెలియని వారికి అప్పగించి రైతుల గోస పుచ్చుకున్న బిఆర్ఎస్ ప్రభుత్వ తీరును మార్చి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో సామాన్య రైతులకు,రైతు కుటుంబానికి చెందిన వ్యక్తులకు మార్కెట్ కమిటి చైర్మన్‌లుగా ఎలాంటి పైరవీలకు తావులేకుండా అవకాశాలు ఇస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.కాళేశ్వరం పేరుతో లక్ష కోట్లకు పైగా నిధులను మింగి రైతులను,రాష్ట్రంను పీకల్లోతూ అప్పుల్లో ముంచి ఇపుడు రాష్ట్రంలో రైతులే లేనట్లు అసలు కాంగ్రెస్ ప్రభుత్వంలో పంటలే పండనట్లు చేస్తున్న కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలు ఆయన అవగాహనలేమికి నిదర్శనమని అన్నారు.దేశ చరిత్రలోనే ఏనాడు లేని విధంగా రికార్డు స్థాయిలో పంటలు పండిరచిన తెలంగాణ రాష్ట్ర రైతులకు నేడు పంటలకు అవసరమైన నీటిని పగిలిపోయిన కాళేశ్వరం నుండి రాలేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్మించిన శ్రీరాం సాగర్,నాగర్జున సాగర్,ఎల్లంపల్లి, నెట్టెంపాడు తదితర ప్రాజెక్టుల నుండే వచ్చాయని యాకాంతం దుయ్యబట్టారు.అంతేకాకుండా గత పదేళ్లలో గొప్పలు చెప్పుకున్న కాళేశ్వరం నుండి కేవలం 90 వేల ఎకరాలకు మాత్రమే నీరు ఇచ్చినట్లు మీ ప్రభుత్వ రికార్డులే చెబుతున్నాయని దద్దమ్మ మాటలు మాట్లాడకుండా అవరమైతే మీ పార్టీ అధినేతలను అడిగి తెలుసుకొని మాట్లాడాలని హితువు పలికారు.అధికారం కోల్పోయి మతి భ్రమించి పిచ్చి కూతలు కూస్తున్న బీఆర్ఎస్ నేతలు మాట్లాడే ముందు గతంలో మీ ప్రభుత్వం రైతుల పట్ల చేసిన ఆకృత్యాలను గుర్తు చేసుకుని మాట్లాడితే బాగుంటుందని లేదంటే ప్రజల చేతిలో భవిష్యత్తులో ఎదురు దెబ్బలు తప్పని హెచ్చరించారు.

# ఉపాధి హామీ పనులతో కూలీలు ఆర్థికాభివృద్ధి సాధించాలి






**-నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**వరంగల్ ప్రతినిధి,26 నవంబర్(తరంగాలు):** ఉపాధి హామీ పనులతో కూలీలు ఆర్థికాభివృద్ధి సాధించాలని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు.మంగళవారం దుగ్గొండి మండలంలోని మందపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో పాల్గొని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధ హామీ పథకం కింద మంజూరైన పనులను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి,ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య,అలుగుబెల్లి నర్సిరెడ్డి, జిల్లా కలెక్టర్ సత్య శారద శారదతో కలిసి విజయోత్సవ వేడుకలు నిర్వహించి ఈజీయస్ పనులను ప్రారంభించారు.ఎన్ ఆర్ జి ఎస్ కూలీలను వారు సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజా రంజక పాలన అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం ముందుకెళుతున్నదన్నారు.రాజ్యాంగ ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కన్న కలలు నిజం కావాలంటే గ్రామాలు అభివృద్ధి చెందాలని,గ్రామీణ ఉపాధి పథకం కింద కూలీలు పలు రకాల పనులు చేస్తూ ఆర్థికంగా ఎదగాలని అన్నారు. ప్రతి పల్లెలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. 2006 సంవత్సరంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టి గ్రామాలలోని కూలీలకు పనులు కల్పించాలని ఉద్దేశంతో కూలీలకు పనులు కల్పించి ఆర్థికంగా ఎదగడానికి కృషి చేశారని అన్నారు.ఎన్ ఆర్ జి ఎస్ పథకం ద్వారా విడుదల అవుతున్న నిధులతో గ్రామాలలో సిసి రోడ్లు, చెరువులలో పూడికతీత, డ్రైనేజీ పనులు,భవన నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. 100 రోజుల పనులలో కూలీలు నిర్లక్ష్యం చేయకుండా పనులు చేపట్టి గ్రామాల అభివృద్ధికి దోహదపడాలని అన్నారు.

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతిపాదించే పనుల విషయంలో మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ ఆయా పనులను చేపడుతున్నట్లు తెలిపారు.గ్రామసభల్లో నిర్ధారించిన పనులకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, సిపిఓ గోవిందరాజన్, ఆర్డీవో ఉమారాణి, ఎమ్మార్వో ఎంపీడీవో ఎంపీవో ఏపీవో ఈజీఎస్ ఆధికారులు, మండల అధికారులు ప్రజాప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట,కొత్తపల్లి గ్రామాలను సందర్శించిన కేంద్ర బృందం






**వర్ధన్నపేట ప్రతినిధి , 26నవంబర్,(తరంగాలు ):** గ్రామాల సందర్శనలో భాగంగా కేంద్ర బృందం మొదట వర్ధన్నపేట పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించారు. మంగళవారం గ్రామాల సందర్శన లో భాగంగా కేంద్ర బృందం వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా 75 వ రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని ఎంపీడీఓ వెంకటరమణ కేంద్ర బృందం,కార్యాలయ అధికారులు సిబ్బందితో రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిజ్ఞ చేశారు.అనంతరం మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చేరుకొన్న కేంద్ర బృందం అక్కడి నర్సరీ, గ్రామపంచాయతీ కార్యాలయంను సందర్శించి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జి వెంకటరమణ,ఎంపిఓఏ ధనలక్ష్మి,పంచాయతీ కార్యదర్శిలు ఏ.రామారావు, పి.మురళీకృష్ణ,రాజు,ఈసిలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-రఘునాధపాలెం వద్ద ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** డిసెంబర్ 5న నిర్వహించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఖమ్మం రఘునాధపాలెం వద్ద నిర్మించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ ప్రదేశంను పరిశీలించారు.ప్రభుత్వ వైద్య కళాశాల శంకుస్థాపనకు రాష్ట్ర మంత్రులు విచ్చేయనున్నారని, అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,రాబోయే రోజుల్లో మెడికల్ విద్యార్థుల అవసరాల దృష్టా నూతన వైద్య కళాశాల భవన నిర్మాణం కోసం రఘునాధపాలెం వద్ద భవన నిర్మాణ పనులకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని,మంత్రులతో శంకుస్థాపనకు అన్ని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన ఉంటే దానికి తగ్గ ఏర్పాట్లను కూడా సిద్ధం చేస్తామని తెలిపారు. మంత్రుల పర్యటన సందర్భంగా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని, సభా స్థలం,సౌండ్ సిస్టం, ప్రజలకు సరిపడా కుర్చీలు, టెంట్, సభా వేదిక ప్రత్యేకంగా పరిశీలించి ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రాజేశ్వర రావు,ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, అధికారులు,తదితరులు ఉన్నారు.

# ఇల్లందలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**వర్ధన్నపేట,26నవంబర్, (తరంగాలు):** ఇల్లంద గ్రామంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండలంలోని ఇల్లంద గ్రామంలో 75 వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రాజకీయ పార్టీల నాయకులు రాజ్యాంగ చిత్రపటానికి,బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి రాజ్యాంగం కల్పించిన హక్కులు,భారత రాజ్యాంగం ప్రాముఖ్యతను తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా, మాజీ జడ్పీటీసీ మార్గం బిక్షపతి,కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తూల్ల కుమారస్వామి,బీజేపీ మండలపార్టీ అధ్యక్షుడు రాయపురపు కుమారస్వామి,మాజీ సర్పంచ్ పెంచాల కుమారస్వామి,బిఆర్ఎస్ నాయకులు తుమ్మల యాకయ్య, ఏరుకొండ వేణుగోపాల్ రావు,కంజర్ల రవి,టెంపుల్ చైర్మన్ పెద్ది రెడ్డి,కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్,గ్రామ పెద్దలు నర్సింహారెడ్డి,తాండ్ర సంపత్,అందే కృష్ణమూర్తి,రాజు యాదవ్,పొన్నాల నాగరాజు,తాండ్ర పవన్ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# కార్పొరేట్ ప్రైవేట్ హాస్పటల్ ఫీజుల దోపిడీని అరికట్టాలి

**-ఖమ్మం జిల్లా కేంద్రంలో పలు ప్రైవేట్ హాస్పటల్లో పి వై ఎల్-పి ఓ డబ్ల్యు బృందం సర్వే**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ప్రభుత్వ హాస్పిటల్స్ లో మెరుగైన వైద్యం అందక పోవడంతో ప్రజలు తప్పని పరిస్థితిలో ప్రైవేట్ హాస్పిటల్స్ ను ఆశ్రయిస్తున్నారని అన్నారు.దీనిని ఆసరాగా చేసుకున్న ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ ఇష్టారాజ్యంగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారన్నారు.టెస్టుల పేరుతో, మందుల పేరుతో ఆపరేషన్ల పేరుతో లక్షల రూపాయల బిల్లులు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అలానే ప్రైవేట్ డయాగ్నొస్టిక్ సెంటర్లపై మెడికల్ మాఫియా పై ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ పై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రైవేట్,కార్పొరేట్ హాస్పిటల్స్ లో ఫీజుల దోపిడీని అరికట్టాలని,ప్రభుత్వ హాస్పిటల్ బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ పి వై ఎల్ పి ఓ డబ్ల్యు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం తలపెట్టింది అందులో భాగంగా మంగళవారం పి ఓ డబ్ల్యు-పి వై ఎల్ బృందం ఖమ్మం పలు ప్రైవేట్ హాస్పటల్లో సర్వే చేసి రోగులతో మాట్లాడారు.ఈ సర్వేలో పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణిపి వై ఎల్ జిల్లా కార్యదర్శి ఎన్ వి రాకేష్ పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోకినపల్లి లలిత, ఆవుల మంగతాయి, జిల్లా సహాయ కార్యదర్శి శోభ, పి వై ఎల్ నాయకులు గొడ్డేటి అశోక్, రమేష్ ,పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ప్రశంస పత్రాలు అందజేసిన

**రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరావు**



**నల్లబెల్లి,నవంబర్ 26(తరంగాలు):** తెలంగాణ మలిదశ ఉద్యమ సమయంలో 20009 నుండి 2014 వరకు వీరోచితంగా పోరాటం చేసి పోలీస్ కేసులకు గురైన ఉద్యమకారులకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నుండి ప్రశంస పత్రాలను రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సాంబరావు మంగళవారం అందజేశారు.ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో ఉద్యమ సమయంలో ఆమరణ నిరాహార దీక్ష చేసిన ఉద్యమకారుడు తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి సామాజికవేత్త బట్టు సాంబయ్య,ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు తంగెళ్ళ భాస్కర్,పరికి నవీన్,కొత్తగట్టు ప్రభాకర్ లు ఉన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆకుల సాంబరావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పొందు పరిచిన విధంగా 250 చదరపు గజాల ఇంటి స్థలం,డబుల్ బెడ్ రూమ్ ఇల్లు,నెలకు 25 వేల పెన్షన్ ఉద్యమకారుల కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27, 28 తేదీలలో కరీంనగర్ నుండి వేములవాడ రాజన్న సన్నిధి వరకు ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో మహా పాదయాత్రను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిసెంబర్ 9 లోపు ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు.నల్లబెల్లి మండలంలో మలిదశ ఉద్యమంలో పోరాటం చేసి పోలీస్ కేసులకు గురైన ప్రతి ఉద్యమకారుడికి ప్రశంస పత్రాలను ఉద్యమకారుల ఫోరం నుండి అందించనున్నట్టు తెలిపారు.

# నూతన ఆర్డీఓని సన్మానించిన మాజీ కౌన్సిలర్ అహ్మద్

**ఆలేరు ఆర్సీ, నవంబరు 26(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరికి బదిలీపై నూతనంగా వచ్చిన రెవెన్యూ డివిజన్ ఆఫీసర్(ఆర్డీఓ)కృష్ణ రెడ్డిని మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ లయిక్ అహ్మద్ వారి ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలసి వారిని శాలువతో సన్మానించడం జరిగింది.



# మందమర్రి లెదర్ పార్క్ అభివృద్ధి పని ప్రారంభం

**-డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ**



**మంచిర్యాల ప్రతినిధి,నవంబర్(తరంగాలు ):** మందమర్రి లో కాంగ్రెస్ ఎస్సి డిపార్ట్మెంట్ నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేణిగుంట్ల సునీల్ లతో మందమర్రి లెదర్ పార్క్ అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి.

**-అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ**

కాంగ్రెస్ ప్రభుత్వంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన లెదర్ పార్క్ గడిచిన పదేళ్ల నుంచి నిరుపయోగంగా ఉండి కెసిఆర్ లెదర్ పరిశ్రమల మీద చిన్న చూపుతో , లేదర్ పరిశ్రమకు బడ్జెట్ కేటాయించకుండా, ఉద్యోగులకు జీతాలు ఇవ్వకుండా,మాదిగలను ఎదగనివ్వకుండా యువతి, యువకులను చెడు వ్యసనాలకు దగ్గరయ్యే విధంగా చేసిన ఘనత కేసీఆర్ కు దక్కుతుంది అన్నారు . లెదర్ ప్రారంభం అయితే ఎన్నో వేలమంది జీవితాలు బాగుపడతాయి అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం శంకుస్థాపన చేసి పరిశ్రమను ఏర్పాటు చేస్తే, తెలంగాణ వచ్చాక కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక లెదర్ పరిశ్రమను మరుగున పడేట్టు చేశారు.ఇప్పుడు అదే కాంగ్రెస్ పార్టీ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పునః ప్రారంభానికి సిద్ధమవుతుంది. రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా లెదర్ పార్కుల అభివృద్ధిలో ప్రభుత్వానికి తోడుంటానని డాక్టర్ పేరుమాండ్ల రామకృష్ణ హామీ ఇచ్చారు.మందమర్రి లెదర్ పార్క్ స్థలాన్ని కబ్జాలకు గురవుతుందని స్థానిక ఎమ్మెల్యే వివేక్ ని కలిసి వారికి వివరించాము.మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకి కలిసి వారికి కూడా ఇక్కడి పరిస్థితిని వివరించాము.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే ఆఫీసర్లకు ఆర్డర్ జారీచేసి ఆ స్థలంలోకి ఎవరు పోకుండా చుట్టూ కందకం తీయించమని ఆర్డర్ జారీ చేసిన ఎమ్మెల్యే కి ధన్యవాదములు,సహకారం అందించిన వరంగల్ జమ్మికుంట రుక్మాపూర్ మందమర్రి లెదర్ పార్కుల రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ ఐఎఎస్ సమంత కి,మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ నాయక్ కి, ఇంచార్జ్ ఆఫీసర్ జన్ను ఉపేందర్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో త్వరలో పరిశ్రమ ప్రారంభం చేయించుకుని స్థానిక ఎమ్మెల్యే ప్రోత్సాహంతో ఇక్కడున్న యువతి, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చూసుకునే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తుందని రామకృష్ణ చెప్పారు.ఈ కార్యక్రమంలో మందమర్రి లెదర్ పార్క్ అధ్యక్షులు విజయ్, రుక్మాపూర్ లెదర్ పరిశ్రమ అధ్యక్షులు రమేష్, జమ్మికుంట లేదర్ పరిశ్రమ అధ్యక్షులు మూర్తి స్వామి, కాంగ్రెస్ పార్టీ ఎస్ఎస్ఎల్ నాయకులు కిరణ్,వారి హక్కుల దండోరా టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాసాయిపేట గ్రామంలో అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన



**-చేసిన ప్రభుత్వ వి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



**ఆలేరు ఆర్సీ, నవంబరు 26(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శంకుస్థాపన చేశారు. అంతకు ముందు యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో నూతనంగా నిర్మించిన వంటగదిని ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు శారీరకంగా దృఢంగా ఉండేందుకు ఏర్పాటు చేసిన రోప్స్ సందర్శించారు. ఆ తర్వాత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఓటు వేసే కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతోపాటు ఓటు వేశారు. తర్వాత మాసాయిపేట గ్రామంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే చదువుకున్న తరగతి గదిలోని బెంచిపై కూర్చున్నారు. రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ఈ కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేశారు. ఆ తర్వాత మాసాయిపేట గ్రామంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన ఏర్పడి ఏడాది పూర్తి అయిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా, రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. అందులో భాగంగా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలో 10లక్షల రూపాయల నిధులతో అంగన్వాడి నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం భారతీయులందరికీ పవిత్ర గ్రంథం

**-ఉప్పరపల్లి హై స్కూల్ ఇన్చార్జి హెచ్ఎం సునీత**



**చెన్నారావుపేట,నవంబర్ 26(తరంగాలు):** రాజ్యాంగం భారతీయులందరికీ పవిత్ర గ్రంథం అని ఉప్పరపల్లి హై స్కూల్ ఇన్చార్జి హెచ్ఎం సునీత అన్నారు. మంగళవారం 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని చెన్నారావుపేట మండలం జడ్.పి.హెచ్.ఎస్. ఉప్పరపల్లి లో సోషల్ ఉపాధ్యాయులు ఏ. ఉదయ్ కుమార్, హంస రామకృష్ణ ఆధ్వర్యంలో ఇన్చార్జి హెచ్.ఎం. ఎస్.సునీత అధ్యక్షతన రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోషల్ ఉపాధ్యాయులు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని గురించి,దాని ప్రాశస్త్యాన్ని గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. రాజ్యాంగ పీఠికనుచదివి అర్థం చేయించారు. రాజ్యాంగం రాసిన ప్రముఖులను గురించి ఉపన్యాస పోటీలు నిర్వహించారు.రంగవల్లులతో రాజ్యాంగం గురించి చిత్రించారు.వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఇంచార్జ్ హెచ్ఎం సునీత మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించడానికి రాజేంద్రప్రసాద్,అంబేద్కర్ మొదలైన మేధావులు ఎంతో శ్రమపడ్డారని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం సునీతతో పాటు సీనియర్ ఉపాధ్యాయులైన రాగి శశిధర్, సిహెచ్ మాధవి,ఎల్ మొగిలి, జి సుందర్,కె.మాధవి,వర్ధెల్లి సతీష్ కుమార్, రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న, జూనియర్ అసిస్టెంట్ జహేద్ పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# రాజ్యాంగ స్ఫూర్తిని విద్యార్థులు పెంపొందించుకోవాలి





**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద**
**-కేంద్ర సమాచార శాఖ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకల**
**-భారత దేశం యొక్క అత్యంత విశిష్టత మన రాజ్యాంగమని కొనియాడిని జిల్లా కలెక్టర్**





**వరంగల్ ప్రతినిధి , 26 నవంబర్(తరంగాలు):** భావిభారత పౌరులైన విద్యార్థులు రాజ్యాంగ స్ఫూర్తిని తెలుసుకోవడంతో పాటుగా పాటిస్తూ ముందుకు సాగాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సూచించారు.రాజ్యాంగం ఆమోదింపబడి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా వేడుకలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో ఈ స్ఫూర్తి పెరుగుతుందని ఆమె కొనియాడారు.కేంద్ర సమాచార ప్రసారమంత్రిత్వ శాఖ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్ సూరునేని ఆధ్వర్యంలోని ఏవీవీ డిగ్రీ కళాశాలలో నేడు ఏర్పాటు చేసిన రాజ్యాంగ దినోత్సవ ఛాయా చిత్ర ప్రదర్శనకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.వ్యాసరచన, వక్తృత్వ వికాస సహా వివిధ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం చేసిన అనంతరం సభను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ప్రసంగించారు. . ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగం భారత ప్రత్యేకత అని పేర్కొన్న కలెక్టర్ రాజ్యాంగ స్ఫూర్తిని విద్యార్థులు పాటించడమే కాకుండా ఇతరులు నిర్వర్తించేలా సైతం చేయాలని కోరారు. భిన్నత్వంలో ఏకత్వం అనేది భారతదేశం ప్రత్యేకత అని పేర్కొంటూ మన దేశ రాజ్యాంగం ప్రపంచంలో అనేక దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలను దూరంగా ఉంచడంలో రాజ్యాంగం కీలక పాత్ర పోషించిందని అన్నారు. విద్యార్థులు రాజ్యాంగానికి సంబంధించిన ప్రాథమిక సూత్రాలు, ఆదేశిక సూత్రాలు హక్కులు విధుల గురించి చదవడంతో పాటుగా ఆచరించడంపై సైతం దృష్టి సారించాలని సూచించారు. పౌరులుగా రాజ్యాంగ పరిమితులకు లోబడి ప్రశ్నించే అవకాశం ఈమేరకు ముందుండాలని తెలిపారు. ఇలాంటి ఫోటో ఎగ్జిబిషన్లు విద్యార్థులలో రాజ్యాంగం పట్ల మరింత గౌరవభావం పెంపొందించేందుకు దోహదపడ్డారని పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫోటో బూత్ వద్ద విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ ఫోటోలు దిగి వారిలో ఉత్సాహం నింపారు.కార్యక్రమ నిర్వాహకులైన కేంద్ర సమాచార ప్రసారమంత్రిత్వ శాఖ ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్ సూరునేని మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదించి 75 సంవత్సరాలు అవడాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం ఏడాది పాటు వేడుకలు నిర్వహిస్తున్నదని తెలియజేశారు. 1949, నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించారని పేర్కొంటూ, రాజ్యాంగ రచనలో డా. బీఆర్ అంబేద్కర్ ప్రధాన భూమిక పోషించారన్నారు.రాజ్యాంగ పీఠిక ద్వారా రాజ్యాంగ స్ఫూర్తిని మనమందరం తెలుసుకోవచ్చునని వివరించారు. రెండు రోజుల పాటూ కొనసాగే ఈ ఎగ్జిబిషన్‌ను వీక్షించాలని ఆయన కోరారు. ఏవీవీ కళాశాల ప్రిన్సిపల్ భుజేందర్ రెడ్డి మాట్లాడుతూ 75



ఏళ్ల గణతంత్రంలో 106 సార్లు రాజ్యాంగ సవరణలు జరిగాయని పేర్కొన్నారు. రాజ్యం పదిలంగా ఉంది అంటే అందుకు కారణం సామాన్య జనం అని అన్నారు.ఈ సందర్భంగా కేంద్ర సమాచార ప్రసారమంత్రిత్వ శాఖ ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్ సూరునేని ఆధ్వర్యంలో రాజ్యాంగ పీఠికచే భారీ ర్యాలీ నిర్వహించారు. దీంతో పాటుగా వేదికపై రాజ్యాంగ పీఠిక ప్రత్యేకంగా ప్రదర్శింపచేశారు. కార్యక్రమంలో భాగంగా రాజ్యాంగ పీఠికలోని అంశాలతో హాజరైన వారిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులనై కేంద్ర సమాచార ప్రసారమంత్రిత్వ శాఖ అధికారి శ్రీధర్ సూరునేని, డీపీఆర్ఓ ఆయుబ్ అలీ, ఎంఈఓ అశోక్, ఎన్ఎస్-ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, వివిధ కాలేజీల బోధన సిబ్బంది, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

# దాతృత్వం చాటుకున్న అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి

**-విద్యార్థులకు బ్లాంకెట్స్,మంకీ క్యాప్ లు పంపిణి చేసిన ఆర్డీవో ఉమారాణి**




**నల్లబెల్లి,నవంబర్ 26(తరంగాలు):** దాతృత్వం చాటుకున్నారు వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి.నల్లబెల్లి మండలం మూడు చెక్కలపల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాల విద్యార్థులకు వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి తన స్వంత ఖర్చులతో బ్లాంకెట్స్,మంకీ క్యాప్ లు అందజేశారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి నర్సంపేట ఆర్డీవో ఉమారాణి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు బ్లాంకెట్స్,మంకీ క్యాప్ లు పంపిణి చేశారు.అనంతరం క్రీడా రంగంలో జిల్లాస్థాయి,రాష్ట్రస్థాయి,జాతీయ స్థాయిలో రాణించేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఫిజికల్ డైరెక్టర్ దేవులను నర్సంపేట ఆర్డీవో ఉమారాణి అభినందించి,శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆర్డీవో ఉమారాణి మాట్లాడుతూ కలెక్టర్ అనుమతితో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి తన స్వంత ఖర్చులతో విద్యార్థులకు చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రత్యేక చొరవ చూపి విద్యార్థినిలకు బ్లాంకెట్స్, మంకీ క్యాప్ లను ప్రధానం చేయడం వారి దాతృత్వానికి నిదర్శనం అన్నారు.చలి తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్య సంరక్షణ చూసుకోవాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మికి విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్




ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, గిరిజన సంక్షేమ శాఖ ఏవో పరశురాములు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, డిప్యూటీ వార్డెన్ వీరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# స్పందన మానసిక దివ్యాంగుల,భధిరుల ఆశ్రయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**-హాజరైన కేయూ పాలక మండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి**




**హనుమకొండ,26నవంబర్,(తరంగాలు ):** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అనురాగ్ సొసైటీ చైర్మన్ కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు ఆధ్వర్యంలో హన్మకొండలోని స్పందన మానసిక దివ్యాంగుల, భధిరుల ఆశ్రయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ అనితా రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత అని,అందుకు ప్రతి భారతీయుడు తన వంతు కృషి చేయాలని పేర్కొన్నారు.భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటు చేసిందన్నారు.అందులో రాజ్యాంగ పరిషత్ చర్చలు,నివేదికలు అందుబాటులో ఉంటాయని కేంద్ర సాంస్కృతిక శాఖ పేర్కొందన్నారు.నవంబర్ 26 నుంచి ఏడాది పొడవునా వేడకలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కంప్యూటర్లు, ఫర్నిచర్,బీరువాలు వితరణ

**-మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన కళాశాల ప్రిన్సిపల్ వీరస్వామి...**



**పాలేరు ఆర్సీ,26 నవంబర్ (తరంగాలు):** పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ కళాశాలకు కంప్యూటర్లు, బీరువా,ఫర్నిచర్ ను తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఫర్నిచర్ లోటు ఉండగా కాలేజీ ప్రిన్సిపల్ వీరస్వామి కుసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తాంబూరి దయాకర్ రెడ్డి తెలిపారు.వారు స్థానిక శాసన సభ్యులు,తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి తెలుపగా స్పందించిన మంత్రి ఫర్నిచర్, కంప్యూటర్లను, ఖమ్మం క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి చేతుల మీదగా జూనియర్ కళాశాల సిబ్బందికి అందించడం జరిగింది. ప్రభుత్వ కళాశాల ఉపాధ్యాయుల బృందం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఆపదలో కుటుంబాన్ని ఆదు కున్న ఎస్బిఐ లైఫ్ చైల్డ్ పాలసీ



**మహబూబాబాద్, నవంబర్26, తరంగాలు :** దమ్మాయి గూడెం కి చెందిన బోడపట్ల రామచంద్రు (42) గత నెల గుండె పోటు తో మరణించారు, తనకు ఇదరు చిన్న కుమార్తె లు వున్నారు, రామ చంద్రుకు ఎస్బిఐ లైఫ్ లో చైల్డ్ పాలసీ వుంది, ఈ పాలసీ కింద ఎస్బిఐ లైఫ్ వారు 5,00,000 రు,, క్లెయిమ్ చెల్లించారు,ఆపద సమయం లో ఎస్బిఐ లైఫ్ వారు 5 లక్షల క్లెయిమ్ చెల్లించి నందుకు నామిని కృష్ణ వేణి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్బిఐ లైఫ్ మహబూబాబాద్, బండి నరేష్ బీఎం , మాట్లాడుతూ కేవలం 2 ప్రీమియం లు కట్టి గుండె పోటుతో మరణించిన రామ చంద్రు కుటుంబానికి 5 లక్షలు ఇవ్వటం తో పాటు, స్మార్ట్ స్కాలర్ చైల్డ్ పాలసీ క్రింద మిగిలిన 1,50,000 ప్రీమియం చెల్లంచటం తో పాటు, మళ్ళీ పిల్లల వివాహానికి లేదా చదువులకు పూర్తి మెచూరిటీ వస్తుందని, ప్రతి కుటుంబ పెద్ద తమ పై ఆధార పడిన కుటుంబానికి బీమా మరియు ఆర్థిక రక్షణ కల్పించే చైల్డ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోవాలి అన్నారు, ఈ కార్యక్రమం లో ఎస్బిఐ లైఫ్ మిత్రలు జగదీశ్, మంద కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు.

## దీక్ష దివాస్ సన్నాహక సమావేశం




**ఆలేరు ఆర్సీ, నవంబరు 26(తరంగాలు) :** జనగాం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 29వ తేదీన జరగబోయే దీక్ష దివాస్ సన్నాహక సమమేశంలో పాల్గొన్న జనగాం జిల్లా దీక్ష దివాస్ ప్రోగ్రాం ఇంచార్జి ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్,ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రులు ఎర్రబెల్లి డయాకర్ రావు, తాటికొండ రాజయ్య మరియు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## బీటీ,సీసీ రోడ్ల పనులను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**ఆలేరు ఆర్సీ, నవంబరు 26(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల కేంద్రంలో సిసి రోడ్డు పనులను, యావపూర్ నుండి తూముకుంట వరకు బిటి రోడ్డు పనులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. బీర్ల ఐలయ్య మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన ఏర్పడి ఏడాది పూర్తి అయిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయవత్సవాలలో భాగంగా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని అందులో భాగంగా ఆలేరు నియోజకవర్గం బొమ్మలరామారం మండల కేంద్రంలో 10లక్షల నిధులతో సీసీ రోడ్లు, 11.30కోట్ల తో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ప్రతి గ్రామానికి లింకు రోడ్లతో పాటు,గుంతలుగా మారిన రోడ్లను రెన్యువల్ చేయాలని పంచాయతీరాజ్ మినిస్టర్ సీతక్కని కోరినట్లు బీర్ల ఐలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మలరామారం మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నన్ను సెకండ్‌హ్యాండ్ అన్నారు



నాగచైతన్యతో విడాకుల గురించి సమంత తాజాగా మరోసారి స్పందించారు. డివోర్స్ తర్వాత తనపై చాలా రూమర్స్ వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎన్నో ట్రోలింగ్స్‌ను ఎదుర్కొన్నట్లు చెప్పుకొచ్చారు. కొందరు తనను 'సెకండ్ హ్యాండ్' అని కామెంట్ చేశారని తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సమంత మాట్లాడుతూ.. 'విడాకులు తీసుకుంటే దాన్ని జనం ఫెయిల్యూర్‌గా పరిగణిస్తారు. ఇలాంటి పరిస్థితులు ఎదుర్కోవడం చాలా కష్టంగా ఉంటుంది. పెళ్లైన నాలుగేళ్లకే చైతన్యతో విడాకులు తీసుకున్న తర్వాత నేను ఎన్నో తీవ్రమైన ట్రోలింగ్స్‌ను ఎదుర్కొన్నా. నన్ను కొందరు 'సెకండ్ హ్యాండ్' అని కామెంట్ చేశారు. నాపై చాలా రూమర్స్ వచ్చాయి. ఎన్నో అబద్ధాలు వ్యాప్తి చెందాయి. అవన్నీ నిజం కాదని చాలా సార్లు బయటకు వచ్చి చెప్పాలని అనిపించింది. కానీ చెప్పడం వల్ల ప్రయోజనం ఏమీ ఉండదని ఆగిపోయాను' అంటూ సామ్ చెప్పుకొచ్చింది.



# తగ్గేదేలే.. భారీ రన్ టైంతో వస్తున్న 'పుష్ప 2'

మరో 9 రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా పుష్ప 2 సందడి మొదలు కానున్న విషయం తెలిసిందే. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, రష్మిక మందన్నా జంటగా నటిస్తున్న ఈ సినిమాకు సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. డిసెంబర్ 05 విడుదల కానున్న ఈ సినిమాకు సంబంధించి ప్రమోషన్స్ ఇప్పటికే స్టార్ట్ అవ్వగా.. విడుదల చేసిన ట్రైలర్‌తో పాటు కిస్సిక్ సాంగ్ సోషల్ మీడియాలో దుమ్మురేపుతున్నాయి. ఇదిలావుంటే ఈ సినిమా రన్‌టైంకి సంబంధించి ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.పుష్ప రన్ టైం దాదాపు 3.21 గంటలు అని తెలుస్తుంది. ఇందులో ఫస్ట్ ఆఫ్ 1.40 నిమిషాలు, సెకండ్ ఆఫ్ 1.51 నిమిషాలు అని తెలుస్తుంది. ఒకవేళ ఇదే నిజమైతే ఈ మధ్య వచ్చిన సినిమాలలో ఇదే అత్యధిక రన్‌టైంతో వచ్చిన సినిమాగా రికార్డులకెక్కుతుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకేలో శ్రీలీల




టాలీవుడ్ యాక్టర్ బాలకృష్ణ హోస్ట్‌గా వ్యవహరిస్తున్న టాక్ షో అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే. బాలకృష్ణ సీజన్ 4లో ఎంటర్‌టైన్ మెంట్ డోస్ పెంచుతూ కొత్త కొత్త సెలబ్రిటీలతో సందడి చేస్తున్నాడు. ఇటీవలే పుష్ప 2 ది రూల్ ప్రమోషన్స్‌లో భాగంగా పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకేలో బాలకృష్ణతో సందడి చేశాడని తెలిసిందే. ఈ ఎపిసోడ్ కూడా నెట్టింట వైరల్ అవుతోంది. భగవంత్ కేసరిలో బాలకృష్ణతో కలిసి నటించిన విషయం తెలిసిందే. ఈ ఇద్దరి కాంబోకు మంచి ప్రశంసలు దక్కాయి. తాజాగా బాలయ్య, శ్రీలీల మరోసారి సందడి చేయబోతున్నారన్న వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. తాజాగా మరో అతిథిగా డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీలను ఫైనల్ చేశారు మేకర్స్. శ్రీలీల అన్‌స్టాపబుల్ తాజా ఎపిసోడ్ షూట్‌లో జాయిన్ అయింది. స్లీవ్ లెస్ టాప్, చీరకట్టులో క్యారవాన్ ముందు హొయలు పోతున్న స్టిల్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇంతకీ శ్రీలీల ఎపిసోడ్ ప్రోమో ఎప్పుడొస్తుందనేది తెలియాల్సి ఉంది. అన్‌స్టాపబుల్ షోలో శ్రీలీల తర్వాత రాబోయే గెస్ట్ నవీన్ పొలిశెట్టి అని ఫిలింనగర్ సర్కిల్ టాక్.

# ఇక్కడ ప్రతిదీ కష్టమే



ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చితనకంటూ ప్రత్యేకంగా ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది కృతిసనన్. తెలుగులో మహేశ్ బాబుతో వన్ నేనొక్కడినే, నాగచైతన్యతో దోచెయ్ సినిమాల్లో మెరిసిన ఈ భామ ప్రస్తుతం హిందీపైనే ఫోకస్ పెట్టిందని తెలిసిందే. ఈ బ్యూటీ 2024 ఈవెంట్‌లో సందడి చేసింది. ఈ సందర్భంగా పాల్గొన్న ఇంటర్వ్యూలో ఇండస్ట్రీలో నెపోటిజమ్ (బంధు ప్రీతి)తోపాటు తన డ్రీమ్ రోల్ ఏంటో చెప్పుకొచ్చింది. డ్రీమ్ రోల్ గురించి మాట్లాడుతూ.. నాకు సూపర్ ఉమెన్ పాత్ర చేయాలని ఉంది. పూర్తిగా నెగెటివ్ పాత్రలో నన్ను నేను ఆవిష్కరించుకోవాలనుకుంటున్నానని చెప్పింది. నెపోటిజమ్‌కు ఇండస్ట్రీ పెద్దగా బాధ్యత వహించదని నేను భావిస్తున్నా. కానీ ఈ విషయంలో మీడియా, ప్రేక్షకులు చాలా కీలక పాత్ర పోషిస్తారు. కొందరు స్టార్ కిడ్స్ పట్ల మాత్రం మీడియా ఎలా వ్యవహరిస్తుందో ప్రేక్షకులు చూడాలనుకుంటారు. ప్రేక్షకులు ఆ స్టార్ కిడ్స్ పట్ల ఆసక్తి చూపించడం వల్ల వారితో సినిమా చేయాలని ఇండస్ట్రీ భావిస్తుంది. ఇది ఒక సర్కిల్ అని నేననుకుంటున్నానంది. మీరు ప్రతిభావంతులైతే ఇండస్ట్రీకి చేరుకుంటారు. ప్రతిభావంతులు కాకపోతే, ప్రేక్షకులతో కనెక్ట్ అవ్వలేకపోతే, అక్కడికి చేరుకోలేరు. నేను వచ్చినప్పటి నుంచి ఇండస్ట్రీ నాకు సాదర స్వాగతం పలికింది. మీరు సినిమా బ్యాక్ గ్రౌండ్ నుంచి రానప్పుడు.. మీరు కోరుకున్నది అందుకునేందుకు సమయం పడుతుంది. మ్యాగజైన్ కవర్‌లో చోటు సంపాదించుకోవడానికి కూడా టైం పడుతుంది. కాబట్టి ప్రతిదీ కొంచెం కష్టంతోనే కూడుకుని ఉంటుందని చెప్పుకొచ్చింది.




# నితిన్ 'రాబిన్‌హుడ్' నుంచి ఫస్ట్ సింగిల్ రిలీజ్

టాలీవుడ్ హీరో నితిన్, వెంకీ కుడుముల కాంబోలో వస్తున్న తాజా చిత్రం రాబిన్‌హుడ్ (%=శీఎఱఅష్త్రశీశీ%). భీష్మ సినిమా తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు మేకర్స్. ఇక విడుదల తేదీ దగ్గరపడటంతో వరుస అప్‌డేట్స్ ఇస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే టీజర్‌ను విడుదల చేసిన చిత్రబృందం తాజాగా ఫస్ట్ సింగిల్‌ను వదిలింది. ఈ మూవీ నుంచి వన్ మోర్ టైం అంటూ సాగే పాటను విడుదల చేసింది. 'లుక్కిస్తే చాలు లక్కీగా ఫీల్ అవుతాను.. వన్ మోర్ టైం..' ఫుల్ స్టైలిష్ గా సాగింది ఈ పాట. ఇక ఈ పాటకు జీవి ప్రకాశ్ సంగీతం అందించగా.. కృష్ణకాంత్ లిరిక్స్.. జీవి ప్రకాశ్, విద్య వోక్స్ కలిసి పాడారు. నితిన్ ఇందులో రాబిన్ హుడ్ అనే దొంగ పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుండగా.. వెన్నెల కిషోర్, రాజేంద్రప్రసాద్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**